

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 13, జూన్, 2023 16 పేజీలు


## తెలంగాణ 2కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువత



9లో.. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

# ములుగు జడ్పీ చైర్మన్‌కు కన్నీటి వీడ్కోలు





2 లో..

- నివాళులర్పించిన మంత్రి కేటిఆర్
- మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత,
- జడ్పీ చైర్మన్ అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ బ్రేన్ డెడ్‌తో మరణించడంతో సోమవారం మల్లంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, పార్టీ కార్యకర్తల మధ్య అంత్యక్రియలు జరిగాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్ కుమార్, జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ విప్ వినయ భాస్కర్, ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి ఆయన అంత్యక్రియలకు హాజరై పార్థివ దేహానికి నివాళులర్పించారు.



## తరుగు పేరుతో దోపిడిపై రైతుల ఆగ్రహం



16లో..

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త : ధాన్యాన్ని తరుగు పేరుతో నిర్వాహకులు దోపిడి చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానిక ముగ్ధుంపురంలో ఐకెపి కేంద్రం వారు శ్రీరామ ధాన్య విత్తన సంఘం వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

## పదిరోజులైనా అందని తాగునీరు



2 లో..

పైపులను మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** పసర రాంపూర్‌లో పది రోజులుగా త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం నీటి అవసరం ప్రతి ఇంటికి అధికంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో పది రోజులు త్రాగునీరు అందకపోతే ఆ ప్రజల జీవన విధానం ఎలా ఉంటుంది.

# పదిరోజులైనా అందని త్రాగునీరు




(మొదటి పేజీ తరువాయి..)

అనేది ప్రజా ప్రతినిధులకు పట్టదా అని ప్రశ్నిస్తున్నారు. పది రోజుల క్రితం 163 జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రొక్లైన్‌తో పనులు తోడుతున్న క్రమంలో మూడు ప్రదేశాల్లో పైపులైన్ దెబ్బతింది. మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతిన్న ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. పది రోజులుగా త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ సర్పంచ్ కానీ అధికారులు, కానీ స్పందించకపోవడం దురదృష్టకరం అంటున్నారు. సమీప కుటుంబీకుల బోర్లను ఆశ్రయిద్దాం అన్నా కూడా బొగ్గు కూడా అడుగంటిపోయాయి. బావులలో చుక్క నీరు లేదు ఇలాంటి పరిస్థితుల్లో నరకయాతన అనుభవిస్తున్న సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారని అంటున్నారు. సంబంధిత గుత్తేదారుపై చర్యలు చేపట్టడం లేదు. సరి కదా కూలీలను సిబ్బందితోనూ విధులు నిర్వర్తిస్తూ ఉన్నారని ప్రజలు అంటున్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు అంటూ ప్రకటన చేస్తున్న నాయకులు, అధికారులు ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా పైపులైన్ దెబ్బతిన్న క్రమంలో త్రాగునీటి కోసం ఇబ్బందులు పడ్డ సంఘటనలను గుర్తుంచుకొని పునరావృతం కాకుండా చేయాల్సింది పోయి పట్టించుకోకుండా ఉండడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. తాగునీటి కోసం 163వ జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన చేపడతామని మహిళలు అంటున్నారు. త్రాగునీటి ఇబ్బందులు ఇంత దుర్భరంగా ఉన్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అడ్రస్ లేకుండా తిరుగుతున్నారని అంటున్నారు. ఫోన్ ద్వారా సంప్రదించిన ఎలాంటి సమాచారం ఉండటం లేదని ప్రజలు అంటునానరు. మళ్లీ ఓట్ల కోసం వచ్చినప్పుడు తప్పకుండా ప్రశ్నిస్తామని అంటున్నారు. క్రమం తప్పకుండా పనులు చెల్లిస్తున్న పంచాయతీ అధికారులు త్రాగునీటి సమస్యపై స్పందించకపోవడం విచారకరమని అంటున్నారు.

## నీరు లేక కుటుంబమంతా ఇబ్బంది పడుతున్నాం



జాల వెంకన్న పసర, రాంపూర్ పది రోజులుగా పైప్ లైన్ నీరు రాకపోవడం వల్ల కుటుంబం అంతా ఇబ్బందులు పడుతున్నాం. కుటుంబంలో చిన్న పిల్లలు కూడా తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం దురదృష్టకరం, ప్రజా సమస్యలను పట్టించుకొని పాలకవర్గం ఉన్న లేకున్నా ఒకటే. ఎండాకాలంలో నీటి సమస్య ఎంత తీవ్రంగా ఉంటే అన్ని ఇబ్బందులు ఉంటాయో అనుభవించిన వారికి తెలుస్తుంది. సామాన్య ప్రజలే ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వెంటనే పైప్ లైన్లను మరమ్మత్తు చేసి త్రాగునీటిని అందించాలని కోరుతున్నాం లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

# ములుగు జడ్పీ చైర్మన్‌కు కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జగదీశ్వర్ మరణం ఎంతో బాధాకరమని, బీఆర్ఎస్ పార్టీకి, ములుగు జిల్లా ప్రజలకు నష్టమని ఆయన తెలిపారు. ఇటీవల ములుగులో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న జగదీశ్ అకస్మాత్తుగా మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఉద్యమ సమయంలో తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్రంలో కోసం పోరాడడని తెలిపారు. జగదీశ్వర్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయన పార్థివ దేహాన్ని వేలాది మందిగా వచ్చిన ప్రజలు, అభిమానుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి సమాధి చేశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తన పోలీస్ సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యకమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తాత మధు సుదన్, ఎంపీలు రంజిత్ రెడ్డి, బాల్క సుమన్, మాలోతు కవిత, వరంగల్, మహబూబాద్ జడ్పీ చైర్మన్‌లు గండ్ర జ్యోతి, అంగోతు బిందు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, జలవనరుల కమిటీ చైర్మన్ ప్రకాశ్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమ దేవి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫీక్, అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డిఆర్ఓ కూతాటి రమాదేవి, ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, మల్లంపల్లి సర్పంచ్ చంద కుమార స్వామి, జిల్లాలోని వేలాది ప్రజలు పాల్గొన్నారు.









## ఐకమత్యంగా ఉన్నారని తెలియజేసేదే 3కే రన్

### -14వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమంలో విజయవంతం చేయాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు




భద్రాచలం ప్రభాతవార్త:

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉన్నారని తెలియజేసేదే 3కే రన్ అన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. సోమవారం ఉదయం భద్రాచలంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్‌లో ఏఎస్పీ పారితోష్ పంకజ్, సిఆర్పిఎఫ్ కమాండెంట్ 141 బెటాలియన్ ప్రశాంత్ ధర్, ఇతర శాఖల ఉద్యోగులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో కలిసి 3కే రన్‌ను ఏఎస్పీ, పీఓ ప్రారంభించి రన్‌లో పాల్గొన్నారు. జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమై సాయిబాబా గుడి నుండి తిరిగి బ్రిడ్జి సెంటర్ వరకు 3కే రన్ చేసిన అనంతరం బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2 నుండి 22 జూన్ వరకు ఒక్కొక్క శాఖ 9 సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియడానికి ఈ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుం టున్నామని, దీనిలో ముఖ్య ఉద్దేశం ఈ 9 సంవత్సరాలలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, ఏర్పడక ముందు ఏ విధంగా ఉండేదో ప్రజలు గ్రహించడానికి ఈ కార్యక్రమాలు జరుగుతు న్నాయని, దానిలో భాగంగా ఈ త్రీ కే రాన్ చేయడం జరిగిందని దీని వలన మనసుల యొక్క ఆరోగ్య స్థితిగతులు ఏ విధంగా దుంటాయో తెలిసిపోతుందని, కనుక వయసు పైబడిన వృద్ధుల నుండి మొదలుకొని విద్యార్థుల వరకు ప్రతిరోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్కొక్క శాఖది వారు సాధించిన ప్రగతిని ఈ పది రోజులవరకు తెలియజేయడం జరిగిందని, మిగతా పది రోజులు వేరే వేరే శాఖ వారు సాధించిన ప్రగతి గురించి ప్రజలకు తెలియజేస్తారని, 14వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా 3కే రన్ ప్రారంభించామని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లల నుండి మొదలుకొని పెద్దల వరకు ఆరోగ్యంగా ఉండడానికి వారు ప్రతి రోజు చేసే దయనందన కార్యక్రమాలలో వ్యాయామం అనేది ఒక పార్ట్‌గా సమయాన్ని కేటాయించుకొని చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 3కే రన్ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా త్రి కే రన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, అసిస్టెంట్ జుడిషియల్ మెజిస్ట్రేట్ సాంబ దుర్గ, 141 సెకండ్ బెటాలియన్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, సింగరాహవులు, సంజీవ్ భగత్, కృష్ణారెడ్డి, ఇంట 'లిజెంట్ ఎస్ఐ యాకూబ్, మునిక్రిష్ణ, శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ నాగలొక్ష్మి, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12ః

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని కంటి వెలు గుతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పీహెచ్‌సీ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేద వర్గాలకు కంటి వెలుగు గొప్ప వరం అని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఏ ఒక్కరు కూడా కంటి శుక్లాల సమస్యతో బాధపడవద్దన్నదే సీఎం కేసీఆర్ ఆశయం అన్నారు. ప్రజల ఆకాంక్ష, అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీష, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహా రావు, డాక్టర్లు, డాక్టర్ పర్మియానాయక్, డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బోల్తాపడిన లారీ

## -జొన్న బస్తాలు మీదపడి మృతిచెందిన మహిళ



నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త
ప్రమాదవశాత్తు జాతీయ రహదారి మూలమలుపు వద్ద మొక్కజొన్న బస్తాల లోడుతో ఉన్న లారీ బోల్తా పడటంతో ఆ రహదారిపై పక్కనే ఉన్న మహిళా మృతిచెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం హర్షనపల్లి శివారులో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని హర్షనపల్లి శివారు జాతీయ రహదారి గుండా అడవిమల్లంపల్లి నుండి వస్తున్న మొక్కజొన్న లోడుతో ఉన్న లారీ ఈ శివారు ప్రాంతంలో మూల మలుపు వద్ద బోల్తా పడటంతో అక్కడే ఉన్న రోడ్డు పక్కన మహిళ పేరు మామిడాలపల్లి సమ్మక్క(70)పై బస్తాలు పడటంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు కుమారుడు సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నగేష్ పేర్కొన్నారు. గతంలో ఈ మూల మలుపు వద్ద పలు పర్యాయాలు వాహనాలు బోల్తా కొట్టిన సందర్భాలు జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణి

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త
మండలంలోని బాధిత కుటుంబాలకు సోమవారం పలువురు చేయూత అందించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పర్కాల కొమురయ్య కుమారుడు పర్కాల రాజు ఇటీవలే వడదెబ్బతో మృతిచెందారు. ఈ మేరకు బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, మండల ఇంచార్జి ఒంటరి రాములు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట స్వేరోస్ రాష్ట్ర నాయకుడు చింత సదానందం, నియోజకవర్గ ఇంచార్జి సాగర్, ఎర్ర భూపాల్ తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

అలాగే అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో ఇటీవలే సంతోష్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, తూటి రమేష్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, సురేష్, వీరన్న, వనపర్తి చేరాలు, అశోక్, తేజావత్ శివ, అశోక్ తదితరులు ఉన్నారు.




# నేరాలు-దారుణాలు



## గుర్తు తెలియని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగింత

ఖానాపురం, జూన్ 12, ప్రభాతవార్త
మండలంలోని అశోక్‌నగర్ శివారులో గల డీఫ్లోరైడ్ ప్రాజెక్టు సమీపంలో సోమవారం ఉదయం గ్రామస్తులు ఒక గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా జేబులో విసిటింగ్ కార్డును బట్టి మృతదేహం మాలోతు మంజాగా సుబేదారి హన్మకొండగా గుర్తించడం జరిగింది. వెంటనే అతని యొక్క పెద్ద కొడుకు అయిన మాలోతు శంకర్‌కు సమాచారం అందించగా అతడు వచ్చి ఇట్టి మృతదేహాన్ని తన తండ్రి అని గుర్తించాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ కొనసాగిస్తున్నట్లు మృతుడికి నలుగురు కుమారులు ఉన్నాట్లు వారు తెలిపారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేవిధంగా చూడాలి



దుగ్గొండి, జూన్ 12, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డాక్టర్ భరత్‌కుమార్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్బిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే పాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, ప్రభుత్వం నుంచి వచ్చే వచ్చే పారితోషికం అందిస్తుందన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సిహెచ్‌వో మేరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాఠశాలలు సందర్శించిన విద్యాధికారి



నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త
సోమవారం పాఠశాలలు పునరుద్దరణ కావడంతో మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడంతో పాటు బడిబాట పాఠశాల రికార్డులను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రుద్రగూడెం గుండ్లపహాడ్ తదితర గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించడంతో పాటు వసతుల ఏర్పాట్లను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టు కె రన్ ప్రారంభం

పాలకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పోలీసులు చేపట్టిన 2కె రన్‌ను వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు ప్రారంభించారు. మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తానుంచి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు టు కె రన్ నిర్వహించారు. ఈసందర్భంగా ఈరవెన్ను సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీస్‌శాఖను బలోపేతం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి.మదార్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు వి.యాకాంతరావు, బుర్క కుమారస్వామి, ముస్కు నిర్మల, చంద్రబాబు, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, బాలునాయక్, పాలకుర్తి, దేవరుప్పుల బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పి.నవీన్, దయాకరన, సీఐ విశ్వేశ్వర్, పాలకుర్తి, దేవరుప్పుల కొడకండ్ల ఎస్ఐలు టి.శ్రీకాంత్, రమేష్‌నాయక్, దేవిడ్, ఎస్ఐ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మేరు సంఘం అధ్యక్షుడిగా రాంబాబు

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త
మేరు సంఘం నూతన మండల కమిటిని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షులుగా గట్ల రాంబాబు, ఉపాధ్యక్షులుగా పెండ్యాల సాంబయ్య, గట్ల కోటేశ్వర్, పెండ్యాల భాస్కర్, మాడిశెట్టి వెంకటేశ్వర్లు తాడూరి సాంబరాజులు ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ రమేష్, కార్యదర్శులుగా పెండ్యాల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రవి, గట్ల కిరణ్, గట్ల కుమార్, పెండ్యాల వెంకటేశ్వర్లు ఉన్నారు. నిర్వాహణ కార్యదర్శిగా పెండ్యాల శ్రావణ్, కోశాధికారిగా గట్ల రవీందర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన వారందరికి రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.



# కాటారం వార్త

## టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కోశాధికారిగా కుమార్ యాదవ్

*మల్హర్‌రావు, జూన్ 12, ప్రభాతవార్త*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) యూనియనఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారిగా రెండవసారి మండలకేంద్రమైన తాడిచర్లకు చెందిన చింతల కుమార్ ఆయదవ్ ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ సోమవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ కౌన్సిల్ మెంబర్ దాసరి కృష్ణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శితో పాటు అన్ని మండలాల కమిటీ జర్నలిస్టు మిత్రులకు కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## కుసుమ జగదీష్ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జవ్వాజి

*పలిమెల, జూన్ 12, ప్రభాతవార్త*

ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ములుగు జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీష్ పార్థీవ దేహాన్ని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల జడ్పీ ఛైర్మన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ–రాకేష్‌లతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించినట్లు బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి తెలిపారు. ఈసందర్భంగా జవ్వాజి మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ పోరాటంలో, ములుగు జిల్లా అభివృద్ధిలో జగదీష్ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, పార్టీ కోసం ప్రజల కోసం అనునిత్యం ఎంతో కృషి చేసే వారని, ములుగు జిల్లా ఒక ఉద్యమ నాయకున్ని, ఒక గొప్ప రాజకీయ నాయకున్ని విప్లవ కారున్ని కోల్పోయిందని అన్నారు. తమ జిల్లా(జయశంకర్ భూపాలపల్లి) నాయకులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ అనేక విషయాలలో తమకు సహకరించిన నేత ఇక లేడనే విషయం తమ మనస్సును ఎంతో కలచివేసిందన్నారు. వ్యక్తిగతంగా ఎంతో నష్టమని, దగ్గరగా ఉండే ఆప్తమిత్రుడైన జగదీష్‌ను కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి కుటుంబానికి అండగా ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు ప్రకటించారు.

# భర్త ఇంటి ముందు ఫ్లెక్సీతో భార్య ఆందోళన

**-న్యాయం చేయాలని నిరసన చేపట్టిన నిహారిక**

**-కొయ్యూర్ ఠాణాలో ఇరు వర్గాల ఫిర్యాదు..కేసు నమోదు**

*మల్హర్‌రావు, జూన్ 12, ప్రభాతవార్త*

తన భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని తనకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు భార్య తనకు ఏడాది వయస్సు ఉన్న కొడుకుతో భర్త ఇంటి ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసనకు దిగిన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు నిహారిక తెలిపిన వివరాల ప్రకారం..ఇదే గ్రామానికి చెందిన మాచర్ల సమ్మయ్య, లక్ష్మిల కుమారుడు సంతోష్‌కు భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన పూజారి నరసింహ స్వామి కూతురు నిహారికతో 2020లో కట్నకానుకలతో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. దీంతో వివాహ అనంతరం హైదరాబాదులో వీరిద్దరి కాపురం అన్యోన్యంగా ఉండగా భర్త సంతోష్ వృత్తిరీత్యా అడ్వకేట్ భార్య నిహారిక బీటెక్ చదువుకున్న చిన్ననాటి మిత్రులు ఒకరు ఫోన్ చేయగా అనుమానం ఫెనుబూతమైంది. చిత్రహింసలు మొదలయ్యాయి. ఏడు అడుగుల కళ్యాణ బంధం ఏడు నెలలకే పటాపంచలై



కళ్యాణలక్ష్మి డబ్బులు, కట్నం కిదం ఇచ్చిన పొలాల పంట డబ్బులు ఇవ్వాల్సిందే అంటే టార్చర్ పెట్టాడని బాధితురాలు నిహారిక ఆవేదన వ్యక్తం చేసింది. వీరి అన్యోన్య కాపురానికి కుమారుడు జన్మించగా అక్రమ సంబంధం అంటగట్టి ఈబాబు నాకు పుట్టలేదు, ఎవరికి పుట్టాడో అంటూ లా క్వశ్చన్‌లతో ఇంట్లో ఉంచి బయట తాళం వేసి చిత్రహింసలకు గురి చేసేవాడని, ఐన కాంప్రమైజ్‌తో కాపురం చక్కదిద్దుకోవాలని పుట్టిన పసి గుడ్డు బాబుతో సంవత్సరకాలం పుట్టింట్లోనే ఉన్నట్లు ఆమె కన్నీటి పర్యంతం అయ్యింది. పెళ్లయిన 7నెలలకు గర్భవతి కావడంతో పుట్టింటికి పంపించిన భర్త సంతోష్ బాబు జన్మించి మూడు సంవత్సరాలైన కాపురానికి తీసుకెళ్లడం లేదని, పలుమార్లు పెద్ద లసమక్షంలో పంచాయతీలు పెడితే తను రాకుండా నాన్న మీద ఒకేసు, అమ్మ మీద, నాపై బంగారం దొంగతనం కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. అతను అడ్వకేట్ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ఎవరికి చెప్పిన పటినంటచుకోవడం లేదని తెలిపింది. అత్త, మామ, భర్త సంతోష్ పెడుతున్న టార్చర్ భరించి కాంప్రమైజ్ అవుతూ భర్తతో కాపురం కోసం న్యాయానికై ఫ్లెక్సీ ఏర్పాటు చేసి భర్త ఇంటి ముందు నిరసనకు దిగింది. హైదరాబాద్‌లో న్యాయవాది వృత్తి కొనసాగిస్తున్నా సంతోష్ పలుమార్లు అనుమానంతో దూషిస్తూ బాబు నాకు పుట్టలేదని నన్ను హింస్తున్నాడని తెలిపింది. డిఎన్‌ఏ టెస్ట్ చేయించి తనకు తన బిడ్డకు న్యాయం చేయాలని వేడుకుంటూ తల్లిదండ్రులతో ఆమె తాళం వేసిన ఇంటి ముందు కొడుకుతో కూర్చుంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొయ్యూరు పోలీసులు బాధితురాలి నుంచి ఫార్యదు తీసుకొని కేసు నమోదు చేశారు. ఇదే విషయంపై అడ్వకేట్ సంతోష్ తండ్రి సమ్మయ్య సైతం తమ కొడుకు పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ, తక కుమారుని పరువు తీసేందుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తప్పుడు కేసులు పెట్టే కుట్ర చేస్తుందని నిహారికపై ఫిర్యాదు చేశాడు. ఇరువురిపై సంబంధిత కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ తెలిపారు.

# కేసిఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు..

**-ఉద్యమకారులను కేసిఆర్ విస్మరించాడు**

**-రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయి**

**-కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్**

*మల్హర్‌రావు, జూన్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ మాయమాటలు నమ్మి మోస పోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.



తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త అంటూ పిలుపునిచ్చారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేశారని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టలేదని, రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పిసీ, నిరుద్యోగ భృతి, పోడు భూములకు పట్టాలు అన్ని జూటా మాటలేనని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిఆర్ఎస్ అంటే ఎవరూ ఓటేయారని పార్టీ పేరును బిఆర్ఎస్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. మాయ మాటలతో మళ్లీ అధికారంలోకి రావడానికి కొత్తకొత్త పన్నాగాలు పన్నుతు పథకాల ఆశ చూపెడుతూ మోసం చేయడానిక యత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఇంతకు ముందు ప్రకటించిన సంక్షేమ పథకాల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. బంగారు తెలంగాణ అని ప్రజలను భ్రమలో నెట్టి అధికారాన్ని మాత్రం కేసిఆర్ కుటుంబం అనుభవిస్తూ కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యకారులను విస్మరించి తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కించారని మండిపడ్డారు. నేడు రాష్ట్రంలో రాబందుల పాలన సాగుతోందని తెలంగాణలో దళితుల మీద దాడులు హత్యలు. అత్యచారాలు పెరిగాయని అన్నారు. కేసిఆర్ మెసాలకు కళ్లెం వేసే సమయం ఆసన్నమైందని, ప్రజలు మోసకారి కేసిఆర్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు..

**-వ్యవసాయ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో విత్తన ఎరువుల డీలర్లకు అవగాహన**

*మల్హర్‌రావు, జూన్ 12, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజ మహేష్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో పోలీసులతో కలిసి ఎరువులు, పురుగు మందుల డీలర్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఓ మహేష్ యాదవ్ మాట్లాడుతూ..విత్తనాలకు సంబంధించిన వివరాలను, స్టాక్ రిజిష్టర్‌లో పొందుపరుచాలని, అంతేగాకుండా విత్తనాల కంపెనీ యొక్క స్టోర్స్, సిర్టిఫికెట్ ఉన్న వాటినే విక్రయించాలని తెలిపారు. ప్రతి రైతు తన బాధ్యతగా రశీదు తప్పని సరిగా తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు రశీదుతో పాటు విత్తనాల బ్యాగును భద్రపర్చుకోవాలని అన్నారు. డీలర్లు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి అధిక




ధరల కు అమ్మి తే చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. కొయ్యూరు పోలీ సులు, మ ండల ఎరువుల విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

# భద్రకాళీ చెరువును ఆక్రమిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**నాయిని రాజేందర్ రెడ్డి**



ప్రభాతవార్త-హన్మకొండ

భద్రకాళి చెరువును బిఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియా ప్రతినిధులు తమవెంట తీసుకెళ్లి పద్మావతి దేవాలయంలోని జయ నర్సింగ్ కాలుజీ ప్రాంతంలో ఉన్న భద్రకాళీ చెరువు ఎఫ్‌టిఎల్‌లోని చెరువును కబ్జా చేస్తున్న ప్రదేశాన్ని చూపించారు. అక్కడే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ నాయకుల కబ్జాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని అన్నారు. బడి, గుడి, చెరువులను కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసిన స్థానిక ప్రజాప్రతినిధి అండదండలతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భద్రకాళి చెరువు శిఖంలోని ఎఫ్‌టిఎల్ ఇతర ప్రాంతం నుండి లారీల ద్వారా మట్టిని తెచ్చి చదును చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు అమ్మవారి చెరువుతో పాటు నగలు, కాజేసే ప్రయత్నం చేసారు. వీరిని భక్తులు ఓ కంట కనిపెట్టాలని అన్నారు. చెరువుల కబ్జాలు పాల్పడుతున్న అధికార పార్టీకి చెందిన నాయకుల భరతం పట్టి ప్రజల్లో నిలదీస్తామన్నారు.

# తెలంగాణ టూకే రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువత



ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ టూకే రన్‌లో హనుమకొండ ప్రాంతానికి చెందిన యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కమీషనరేట్ పోలీసుల ఆద్వర్యంలో తెలంగాణ టూకే రన్‌లో సోమవారం నిర్వహించారు. నగరంలోని విద్యార్థులు, వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువతి యువకులు, స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ బాషా షేక్ పచ్చ జెండా ఊపి పరునుగును ప్రారంభించారు. మనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ వరకు నిర్వహించబడిన పరుగులో అధికారులతో కల్పి యువతీ, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పరిగెత్తారు. పబ్లిక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పరుగు ముగింపు కార్యక్రమంలో ఈ పరుగులో ప్రథములుగా నిలిచిన యువతి, యువకులకు అధికారుల చేతుల మీదుగా నదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమీషనర్ యువత ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడుతున్న ఈ వేళ ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నాం. ఈ తొమ్మిడి సంవత్సరాల కాలం మనం సాధించిన అభివృద్ధితో పాటు ఇంకా ఏం సాధించాలనే దానిపై యువత తెలుసుకోవాలని. తెలంగాణ ఏర్పాటు అనంతరం దేశంలోనే తొలిసారిగా మహిళ భద్రత కోసం షీటీంలను ఏర్పాటు చేయబడిందని, నేరాల నియంత్రణ కోసం దేశంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 70 శాతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామని. కార్పొరేట్ భవనాల స్థాయిలో పోలీస్ భవనాలు ఏర్పాటు చేసుకున్నామని, త్వరితగతిన పోలీస్ సహాయాన్ని పొందేందుకు దయల్ 100ను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని. అలాగే 2014 ముందుగా డొక్కు పోలీస్ వాహనాల్లో విధులు నిర్వహించిన పోలీసులకు తెలంగాణ ఏర్పాటు అనంతరం అధునాతనమైన కార్ల అందజేయడంతో వారి పనితీరులో వేగం పెంచడంతో పాటు, నేరం జరిగిన క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సాయాన్ని అందిస్తోందని ముఖ్యంగా తెలంగాణ పోలీస్ విభాగంలో వస్తున్న మార్పులను చూసి నేటి యువత కార్పొరేట్ ఉద్యోగాలకు స్వస్తిపలికి పోలీసు కొలువుల కోసం పోటిపడుతున్నారని పోలీస్ కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు మురళీధర్, అబ్బుల్బారి, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశూక్లా, అదనపు డిసిపిలు సురేష్‌ఖుమార్, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సంజీవ్, ఏసిపిలు, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, డేవిడ్ రాజు, నాగయ్య, అనంతయ్యతో పాటు ఇన్‌స్పెక్టర్లు ఆర్ఐలు ఎస్ఐలు ఇతర పోలీస్ అదికారులు సిబ్బంది, ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ చైర్మన్‌గా రాజమౌళి ఏకగ్రీవ ఎన్నిక



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12
ప్రభాతవార్త :

ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్(ఐడీఎంఏ) ఈనెల 9న నిర్వహించిన ఎన్నికల్లో జె.రాజమౌళి ఎండి యూరోమెడికల్ ఇంటర్నేషనల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. రాజమౌళి కేయూ ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థి కావడం గర్వకారణం అని, కాలేజీ అధ్యాపక బృందం, ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, విద్యార్థి బృందం సన్మానించారు. రాజమౌళి 1979 కేయూలోని ఫార్మసీ కళాశాల నుంచి పట్టా పొందారని, కేయూకు అనుబంధంగా ఉన్నటువంటి ఫార్మసీ కోర్స్ అవసాన దశలో ఉన్న ఫార్మసీ కోర్సును నిలబెట్టడంలో కృషిచేసిన వారిలో రాజమౌళి ప్రథముడు అని తెలిపారు. 1980లో బాంబేలో ఆల్కెమ్ లాబరేటిలో మెడికల్ రిప్రసంటేటివ్‌గా తన వృత్తి ప్రయాణం మొదలుపెట్టారు. తన కృషి, అంకితభావం కారణంగా అతి తక్కువ వ్యవధిలో కంపెనీలోనే అత్యుత్తమ స్థానాలకు ఎదగలిగారని తాను సంపాదించిన అనుభవం, స్వయంగా సాంకేతిక నిపుణుడు కావడం వల్ల 1986లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి సన్‌రైజ్ ఇంటర్నేషనల్ ల్యాబ్ పేరుతో అతిచిన్న సొంత ఫార్మా పరిశ్రమ ప్రారంభించారు. డబ్ల్యుహెచ్‌వో సర్టిఫికెట్ సాధించి ఎన్నో బహుళ జాతి కంపెనీలకు జాబు వర్క్ చేస్తూ 20పై చిలుకు ఇతర దేశాలకు ఎగుమతులు ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు రాజమౌళిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆచార్య గాదె సమ్మయ అధ్యాపకులు తెలిపారు.




## ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పర్వతగిరి, జూన్ 12, ప్రభాతవార్త



పర్వతగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం వెయ్యి పెంపు మొత్తం 4116 రూపాయలు చేసిన సందర్భంగా మండల వికలాంగుల అధ్యక్షుడు బర్ల బాబు గొరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న జిల్లా రవిందర్ చింతపట్ల వెంకన్న పుల్లూరి కుమారస్వామి, నరెడ్ల రాజు, ఈగ శ్రీనివాస్, నాగుల వీరస్వామిలు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పరవ్తగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగుకుమార్, వార్డు సభ్యులు బాబు, తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ కిష్టయ్య, దొనికె కొమురయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను అవమానించిన రాష్ట్ర ప్రభుత్వం

రాయపర్తి, జూన్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను అవమానించిందని ఎంఈపీఏ మండల అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కుల వృత్తులకు రూ. లక్ష సాయం అందజేసే జాబితాలో ముదిరాజ్ కులాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. వెంటనే ఆ కులాల జాబితాను సవరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. చేపల వేటకు వెళ్లడానికి సైతం ముదిరాజ్ కుల పరికరాలు లేవన్నారు. తప్పిదం ఎక్కడ జరిగిందో సమీక్షించాలి. రూ. లక్ష ఆర్థిక సాయం చేసే కుల వృత్తులలో ముదిరాజ్‌లను చేర్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తుల్ని బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని గత ప్రభుత్వాలు చేసిన ప్రకటన సుప్రీం కోర్టులో కూడా విచారణ జరిగి అసెంబ్లీకి తీర్మానం పంపిచారని తీర్మానాన్ని సీఎం కేసీఆర్ అసెంబ్లిలో ప్రస్తావించకుండా తాత్సారం చేస్తూ ముదిరాజ్‌లను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొమ్ము ప్రభాకర్, కార్యదర్శి కనుకుంట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహప్రతిష్ఠాపన ప్రదేశం పరిశీలన

పర్వతగిరి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని కల్లెడ గ్రామ బూరుమడ్ల గ్రామాల మధ్యన ఉన్న భైరవుని గుట్టపైన అతి పెద్ద అంజనేయుని విగ్రహాన్ని ప్రతిష్టించడానికి కల్లెడ వాస్తవ్యులు ఆర్‌డీఎఫ్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి రామ్మోహనరావు పరిశీలించారు. పలువురు గ్రామస్తులు గుట్ట యొక్క ప్రాముఖ్యతను చారిత్రాత్మకతను గుర్చి వివరించారు.




# ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం



**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం జూన్ 12 సందర్భంగా సోమవారం స్థానిక స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ మరియు చైల్డ్‌లైన్-1098ల ఆధ్వర్యంలో విస్‌డమ్ పాఠశాల బాలబాలికలచే ర్యాలీ మరియు అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు.ర్యాలీ పాఠశాల కరెస్పాండంట్ జహంగీర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో బాలలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం,పిల్లలు బడిలో పెద్దలు పనిలో,బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి,అందరూ చదవాలి అందరూ ఎదగాలి,పని కెందుకు తొందర చదువుకో ముందర,బాల కార్మిక వ్యవస్థ దేశ ప్రగతికి ఆటంకం అని నినాదాలు ఇచ్చారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ జావిద్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలకార్మిక రహిత నూతన సమాజం కొరకు పాటు పడుదామని తెలిపారు.బడి బయటి పిల్లలందరూ బాల కార్మికులేనని అన్నారు.బాల కార్మికులు ఎక్కడ కనిపించినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098కి ఉచిత కిఆల్ ద్వారా సమాచారం అందించి సహాయం తీసుకొని బాలల రక్షణకు పాటుపడదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది వీర భద్రయ్య, రియాజ్, ప్రశాంత్, కుమారస్వామి, ఇలియాస్, రవీందర్, సుకన్య, అరుణ, ఫర్జానా మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# కోరం లేక మండల సభ వాయిదా



**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించతలపెట్టిన మండల సర్వ సభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడింది. ముందుగా ములుగు జడ్పిచైర్మన్ కుసుమ జగదీశ్వర్ అకాల మరణాన్ని చింతిస్తూ మౌనం పాటించిన అనంతరం ఎంపిపి మోతె కళావతి కోరం లేనందున సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సభకు సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు 25 శాఖలకు సంబందించిన అధికారులు సకాలంలో హాజరు కావాల్సి ఉండగా సోమవారం నిర్వహించిన సభకు ఉదయం 11గంటలకు రావాల్సిన వారు 12 గంటలు అయినా కూడా అటు అధికారులు, ప్రజాప్రతినిధులు, అవసరమైన మేరకు హాజరుకాకపోవడం వారి నిర్లక్ష్యాన్ని తెలుపుతుంది. 11మంది ఎంపిటిసిలకు గాను ఐదుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అదేవిధంగా 27మంది సర్పంచ్‌లకు గాను చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ మాత్రమే హాజరయ్యారు. అదేవిధంగా సుమారు 25 శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాల్సి ఉండగా కేవలం ఐదు శాఖలకు సంబందించిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. ప్రతి మూడు నెలలకు ఒసారి జరిగే సభకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి స్థాయిలో హాజరై ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను చర్చించి మూడు నెలల్లో జరుగబోయే అభివృద్ధిని సమిక్షించి జిల్లా అధికారులకు మినిట్స్ రూపంలో పంపించాల్సి ఉండగా తూతూ మంత్రంగా సమావేశాలకు హాజరుకావడం పట్ల మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలలో అధికారం కోసం ఆరాటపడే ప్రజాప్రతినిదులు, మండల సభలకు హాజరుకాకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు.

## పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకుంటున్న ప్రజలు- డీసీపీ కరుణాకర్



**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**

ప్రజలు పోలీసు సేవలను ఎంతో ఉపయోగకరంగా సద్వినియోగం చేసుకుంటున్నారని వరంగల్ డీసీపీ కరుణాకర్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో పోలీస్ 2కే రన్ కార్యక్రమాన్ని విజయవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిపి మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేస్తున్న క్రమంలో ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రజలు కూడా పోలీసు సేవలను ఉపయోగించుకోవడంలో ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ 100 డయల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేరాలను అదుపులో ఉంచడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిఘా నేత్రాలు రాష్ట్రంలో ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. యువకులు సన్మార్గంలో నడువాలని రాష్ట్ర అభివృద్ధిలో అందరు భాగస్వాములై రాష్ట్ర సంక్షేమం కోసం పాటుపడాలన్నారు ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న పథకాల వల్ల దేశంలోని ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం ఎంతో ముందు వరుసలో ఉందన్నారు. అనంతరం టూకే రన్‌ను ప్రారంభించి అంబేద్కర్ సెంటర్ వరకు వెళ్లారు. అక్కడ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో శ్రీనివాసులు, ఏసిపి సంపత్‌రావు, సిఐలు పులి రమేష్‌గౌడ్, సూర్యప్రసాద్, ఎఫ్ఆర్వో రమేష్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, డివిజన్‌లోని ఎస్ఐలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, యువకులు, పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం ఎక్కడ

**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 9 సంవత్సరాలు అయిపోయింది రాష్ట్రంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు పక్కా భవనాలు లేకపోవడం చాలా విచారకరమని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ముస్లిం మైనార్టిలకు సంబంధించిన 5 శాకలు పూర్తిగా నిర్వీర్యం అయిపోవడం చాలా విచారకరమన్నారు.అందులో వరంగల్ జిల్లా యందు మైనార్టీ సంక్షేమ పథకాలు అమలు చేసే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు పక్కా భవనం లేక అద్దె భవనాలు దొరకగా సర్క్యూట్ గెస్ట్ హౌస్ సమీపంలో ఆర్ అండ్ బికి సంబంధించిన భవనంలో తాత్కాలికంగా నడుపుతున్నటువంటి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ వారు బలవంతంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఫర్నిచర్‌ను పక్కకు వేయడం విచారకరము మైనార్టీ ఫైనాన్స్ శాఖ వారు ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడం విచారకరం అసలు తెలంగాణ వచ్చిన తర్వాత మైనార్టీ కార్పొరేషన్ యొక్క సంక్షేమ పథకాలు ఏమిటో తెలియని పరిస్థితుల్లో మైనార్టీ వర్గాల ప్రజలు ఉండడం అది కాకుండా ఉన్న కార్యాలయాన్ని కూడా దిక్కుతోచని స్థితిలో వదిలిపెట్టడం చాలా విచారకరమని అన్నారు.

## పల్లె ప్రగతి పనుల ఆకస్మిక తనిఖీ



**నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త**

పల్లె ప్రగతి దినోత్సవ ముందస్తు ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్ అధికారి శ్రీదేవి సోమవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయ తీలో తనిఖీలు నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, దర్మేందర్, శాంత ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే అందించాలి

**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**




ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే 70 శాతం సబ్సిడీ కింద అందించాలని కల్తీ క్రిమిసంహారక మందులను అరికట్టాలని ఈ సీజన్ నుండే పంటల భీమా పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేస్తూ సోమవారం అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు.వ్యవసాయ పంటల దిగుబడిలో విత్తనాలదే ప్రధాన పాత్ర జిల్లాలో రోజురోజుకు కల్తీ విత్తనాలు అమ్మకం పెరిగింది.దీనిని వెంటనే అరికట్టాలని ప్రభుత్వమును డిమాండ్ చేశారు.పంటలు పండే సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదు మార్కెట్లో ప్రైవేట్ కంపెనీలు తయారుచేసిన ఎరువులు అధికంగా ఉండడం ప్రభుత్వం నుండి రైతులకు ఎరువులు అందకపోవడంతో అధిక ధరకు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఉంది సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు 100 శాతం బ్యాంకుల నుండి రుణాలు అందించాలని కోరుతున్నాము అలాగే ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ వడ్డీతో సహా ప్రభుత్వమే ఏకకాలంలో బ్యాంకులకు చెల్లించాలని ప్రభుత్వం ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఖరీఫ్ సీజన్ నుండే ఆహార వాణిజ్య పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, జిల్లా నాయకులు గట్టి కృష్ణ, భోగి సారంగపాణి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ధనసరి సురేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి కార్యక్రమాల పనుల పరిశీలన

**దుగ్గొండి, జూన్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన దశాబ్ది ఉత్సవాలను స్టేట్ అబ్జర్వర్ శ్రీదేవి పరిశీలించారు. మండలంలోని గిర్నిబావి గ్రామ పంచాయతీలో సోమవారం దశాబ్ది ఉత్సవాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూన్ 2 నుండి 21 వరకు జరిగే ఉత్సవాలను పంచాయతీ కార్యక్రమాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో ఫ్లెక్సీలు, బ్రోచర్లు, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇవ్వాల్సిన దుస్తులు, వారికి షూ అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 15న పల్లె ప్రగతి కార్యక్రమాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఓడీఎఫ్ ప్లస్ సంబందించిన పనులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంద శాతం తడి పొడి చెత్త వంద శాతం మురికి నీటి నిర్వాహణ పరిశుభమైన గ్రామంపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పివో వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, శ్రీనివాస్, ప్రవీణ్, స్రవంతి, ఎస్‌కే యాస్మిన్‌లు పాల్గొన్నారు.



# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

**-2కె రన్ విజయవంతం**



మానకొండూర్, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు భాగంగా సోమవారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు పాల్గొని జెండా ఊపి 2కె రన్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన పల్లె మీది బస్టాండ్ నుండి చెరువుకట్ట సమీపం వరకు 2కె రన్ నిర్వహించారు. 2కె రన్‌లో మండలంలోని వివిధ శాఖ అధికారులు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మానకొండూర్ నియోజకవర్గం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చదనంతో కలకలాడుతున్నాయన్నారు. పేదప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్ గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, శ్యాంసోన్, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎంఈఓ మధుసూదనచారి, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

–పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మానకొండూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయం పున: నిర్మాణం భాగంగా దేవాలయంలో హోమం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, కిరణ్, రఘు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఆరేపల్లి మోహన్



మానకొండూర్, ప్రభాతవార్త :
మానకొండూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పెద్దమ్మతల్లి దేవాలయం పున: నిర్మాణంలో భాగాంగ హోమం ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు పిట్టల మధు, దండబోయిన శేఖర్, నెల్లి మురళి, ఇజగిరి రమేష్, అల్లాడి రఘునాథరావు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొనసం బలరాం(83)అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బలరాం గత కొన్ని సంవత్సరాలుగా ఒక్కడే జీవిస్తున్నాడు. ఒంటరి జీవితం భరించలేక, అనారోగ్యానికి గురుకావడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఆవరణలోని సిమెంట్ పోల్‌కు ఉరి వేసుకుని ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కొడుకు జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిఖనిలోని ఎఫ్సీఐ గోదాంలో పనిచేస్తున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

## ప్రముఖ కవి చత్రపతి దంపతులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సినిపాటల రచయిత, తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్ళపల్లి చత్రపతి శ్రీనివాస్ దంపతులకు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి గంగుల కమలాకర్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చేతులమీదుగా సన్మానాన్ని చేశారు. ఆయన గత కొద్ది కాలంగా పలు కవితలు రాసి సమాజ చైతన్యానికి కృషి చేస్తున్నందుకు ఆయన ప్రతిబను గుర్తించి రాష్ట్ర ప్రతిభ ఉత్సవాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, కరీంనగర్ మేయర్ సునిల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరి మహిపాల్ రెడ్డిని సన్మానించిన గంగరాజు



చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఎస్వీజేసి కళాశాల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డిని కరీంనగర్ జిల్లా కౌన్సిల్ ఫోరం జిల్లా కన్వీనర్ వడ్లూరి గంగరాజు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యం నాయకత్వ లక్షణాలు కలిగిన మహిపాల్‌రెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకోవడం హర్షనియమని అన్నారు. ఆయన హయంలో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీజేసి విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మేడ వెంకట వరప్రసాద్, బాలికల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, డైరెక్టర్లు సింహచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు దండె క్రిష్ణ, కొండల్ రెడ్డి, మాజీ ఎంపిపి తౌటు మురళి, మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, దళిత సంఘాల నాయకులు కోదాటి రాజయ్య, వడ్లూరి జానీ, సామాజిక నాయకులు స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం అయింది

**- 2కె రన్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యమైందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం హర్షదాయకమన్నారు. చొప్పదండి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్‌లను అందించామని పట్టణాభివృద్ధికి 100 కోట్లు అందించామని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు యువకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వొడ్నాల యుగ్నేష్

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు వొడ్నాల యుగ్నేష్ త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గంగాధర మండలం మధురానగర్‌లో టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యంతో సోమవారం బేటి అయ్యారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి హైదరాబాద్ గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. కాగా సామాజిక కార్యక్రమాల్లో ఉత్సహంగా పాల్గొంటూ మండలంలో యూత్ ఐకాన్ నిలుస్తున్నాడని అన్నారు. ఈయన చేరిక సమాచారంతో మండలంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

## నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

**- సిద్ధార విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ సిద్ధార్థ విద్యా సంస్థల లక్ష్యమని సిద్ధార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి విద్యార్థుల విద్యాకోసం సుదుర ప్రాంతాలకు వెళ్లి వారిని చదివించడం ఇబ్బందికరంగా ఉంటుందని కార్పోరేటుకుదీటుగా విద్యను గ్రామీణ ప్రాంతాలలో అందించడమే లక్ష్యంగా చొప్పదండిలో తమ విద్యా సంస్థను ఈ విద్య సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని తెలిపారు. కరీంనగర్‌లో గత మూప్పై సంవత్సరాలుగా తమ విద్యా సంస్థలు ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చి దిద్దాయని వారి విద్య సేవలను కొనియాడారు. నేటి అదునిక సాంకేతిక కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలిబాల్, క్రికెట్, ఇతర క్రీడా అంశాలపై యోగా, విద్యార్థుల మానసిక సామర్థ్యాలను పెంపు చేసే దిశగా పలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని తెలిపారు. మేము అందిస్తున్న ఈ సేవలను చొప్పదండి మండలంతో పాటు ఇతర గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**మహబూబాబాద్, జూన్12, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోనిఇ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక అధనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్‌లతో కలసి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో మొత్తం 97ధరఖాస్తులు వచ్చాయని అట్టి ధరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికై ఆదేశించినట్లు తెలిపారు.



## పరుగు పందెంలో ఏపూరు యువకుల హవా



**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2 కె రన్‌లో మండలంలోని ఏపూరు యువకులు విజయకేతనం ఎగురవేసారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇదే గ్రామానికి చెందిన యువకులు కైవసం చేసుకొని జిల్లా కలెక ్టర్, ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. టాప్ త్రీలో గూడూరు మండల వాసులే నిలిచిన ఈ సంఘటన ప్రత్యేకతను సంతరించుకుంది. ఏపూరు గ్రామ యువకుల ప్రతిభను జిల్లా, మండల అధికారులు అభినందించారు. వివరాలిలా ఉన్నాయి. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్

### ముగ్గురికి జిల్లాస్థాయి బహుమతులు

స్టేడియంలో సోమవారం జిల్లాస్థాయి 2కె రన్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, యువకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ 2కె రన్‌లో గూడూరు మండలంలోని ఏపూరు గ్రామం నుండి కూడా ముగ్గురు యువకులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ సాధన చేస్తున్న ఈ యువకులు 2కె రన్‌లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ముగ్గురు యువకుల్లో ఈరబోయిన మహేష్ ప్రథమ స్థానం, బానోతు జ్ఞాని ద్వితీయ స్థానం, బానోతు తరుణ్ తృతీయ స్థానంలో నిలిచారు. కాగా వీరికి జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ శశాంక, ఎసీ ్ప శరత్‌చంద్రపవార్‌లు నగదు పారితోషికాలను అందజేసారు. కాగా తమ గ్రామ యువకులు జిల్లాస్థాయిలో బహుమతులు సాధించడం పట్ల సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్‌తో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి



**ప్రభాతవార్త- హన్మకొండ:**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాలకార్మికులకు వారి తల్లిదండ్రులకు చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యతన్నారు. బాలలందరిని బడికి పంపిద్దాం, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదదిద్దుదాం. బాల కార్మిక వ్యవస్థను అంతం చేసేంత వరకు పోరాడుతూనే ఉంటాం. బలపం పట్టాల్సిన చేతులు బండెడు చాకిరితో చిద్రమైపోతున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అంతేగాని నేటి బాలలే రేపటి కార్మికులుగా మారకూడదన్నారు. పిల్లలందరు పనిలో కాదు బడిలో ఉండాలి అనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ గురుకుల విద్య సంక్షేమం పథకాల ద్వారా 9,47,200 మంది విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. 2011 గణాంకాల ప్రకారం ఇండియాలో 10.1 మిలియన్ల బాల కార్మికులు ఉన్నారని, వీరిలో 8.1 మిలియనల్ల బాల కార్మికులు గ్రామీణ భారతంలోనే ఉన్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 21 కోట్ల 70లక్షల మంది బాలకార్మికులు ఉన్నారు. 5-14 సంవత్సరాల లోపు గల బాలల్ని పనిలో వినియోగించడం నేరంగా పరిగణించబడుతుంది. ఆఫ్రికా, ఆసియా, పసిపిక్, ప్రాంత దేశాల్లోనే 90 శాతం బాల కార్మికులు ముగ్గుతున్నారు. ఒక్క ఆఫ్రికాలోనే 7.1 కోట్ల మంది బాల కార్మికులు మగ్గుతున్నారు. 5-17 ఏండ్ల లోపు బంగారు భవిష్యత్తు ఉన్న 7.3 కోట్ల బాలలు అత్యంత ప్రమాదకర పనుల్లో తమ జీవితాన్ని వెళ్లబుచుతున్నారు. 71 శాతం మంది బాలకార్మికులు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో దుర్భరం అనుభవిస్తున్నారు. 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా అంతరం చేయడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం 2021 నినాదం యాక్ట్ నౌ ఎండ్ చైల్డ్ లేబర్. 2021ని అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి తీర్మాణించిందన్నారు.

## ప్రారంభమైన బడులు బడిబాట ర్యాలీలు

### పూలు మామిడి తోరనాలతో పాఠశాలలు అలంకరణ

**వేలేరు జూన్12 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వేలేరుతో పాటు వివిధ గ్రామాల్లో పాఠశాలలు వేసవి సెలవులు ముగియడంతో సోమవారం తిరిగి పు:న ప్రారంభం అయ్యాయి. ఆయా హెచ్ఎంల ఆధ్వర్యంలో పూలు మామిడి తోరనాలతో పాఠశాలలు అలంకరణ చేశారు. వేలేరు జడ్సి హెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం నాగకుమారి ఆధ్వర్యంలో విధ్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఎంపిపిఎస్ వేలేరు పాఠశాలలో విధ్యార్థులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాదవరెడ్డి, ఎఎంసి చైర్మన్ సూత్రపు తిరుమల, సిఆర్పి మొగిలి చర్ల శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వధువుకు ఆర్థిక సాయం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన వడ్లూరి మధుసూధనచారి కుమార్తె మౌనిక వివాహం సందర్భంగా ఆ నిరుపేద కుటుంబానికి అండగా వధువు వివాహానికి ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పం సేవాభావంతో జీజే5 ఫౌండేషన్ అధినేత అడ్వకేట్ వెంకటరత్నం ముందుకొచ్చి ఆ పేద వధువు మౌనిక వివాహానికి కావలిసిన నగదు ఆర్థిక సహాయం మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఆ వదువు తండ్రి వికలాంగుడు, నిరుపేద కుటుంబ కూళీ పని చేసుకుంటూ జీవనం కొనసాగించడం గమనార్హం. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలుగం శ్రీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అంతక్రియల్లో పాల్గొన్న కేటీఆర్





**ప్రభాతవార్త- హన్మకొండ:**

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ భౌతిక కాయానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, మంత్రులు, సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లంపల్లిలో జరిగిన జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## పర్యాదు దారులకు న్యాయం జరగాలి



**మహబూబాబాద్, జూన్12, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లాపోలీస్ కార్యాలయంలో ప్రజల నఉండి వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి పిర్యాదును చట్టప్రకారం పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకొవాలని ఆదేశించారు. జిల్లాపోలీస్ కారానయలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనపై డివిజన్లో సమావేశం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తూర్పు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శంకుస్థాపన లకు 17వ తేదిన మంత్రి కేటిఆర్ వరంగల్ తూర్పు పర్యటన సందర్భంగా ఆజంజా హి మిల్ మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభ గురించి 12వ డివిజన్‌లోని పోచమ్మగుడి వద్ద ముందస్తు సన్నాహాక సమావేశాన్ని స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే డివిజన్లోని ప్రజలకు సభకు ఆహ్మానించిన ఎమ్మెల్యే నరేందర్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, డివిజన్ ఇంచార్జి పొగాకు సదానందం,ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ 2కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువత

వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్



**వరంగల్ క్రైం జూన్12 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో తెలంగాణ 2కె రన్‌ను సోమవారం నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు వాకర్స్ అసోసియేషన్స్ వైధ్యులు విధ్యార్థులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ రిజ్వానా షేక్‌లు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించి ర్యాలీలో అందరూ ఉన్సాహంగా పాల్గొన్నారు. ఈ పరుగు పందెంలో ప్రధములుగా నిలిచిన యువతి యువకులకు అధికారుల చేతుల మీధుగా నగదు పురష్కారం అందజేశారు.

## విధ్యార్థులకు పుస్తకాలు స్టడీ మెటీరియల్ పంపిణీ



**కమలాపూర్ జూన్12 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని దయ హృదయ చాటిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్యూషన్ స్పాట్ 10 మంది సెమీ ఆర్ఫన్ విధ్యార్థులకు 15వేలు విలువ చేసే పుస్తకాలు నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్, ఇతర స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానికి ఎస్సై సతీష్, డా.పుల్ల శ్రీనివాస్, దయ హృదయ చాటిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల శాంతి కుమార్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో విధ్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షంచారు. దయ హృదయ చాటిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుల్ల కిషన్, ట్యూషన్ స్పాట్ ఇంగ్లీష్ స్పాట్ అడ్మిన్‌స్ట్రేటివ్ శరత్ బాబు, అకాడమిక్ హెడ్ సరయు హెడ్, ట్యూషన్స్ స్పాట్ టీచర్స్ శ్రీధర్, పి.శ్రావణి, మున్నా భేగం, కె,శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న వీరభద్రుని ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

**భీమదేవరపల్లి జూన్12 ప్రభాతవార్త:**



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీర భద్రుని ఆలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఈనెల 21న వీరభద్రుని ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించ నున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక దినోత్సవంలో ప్రత్యేక పూజలైన వీర భద్రునికి రుద్రాభిషేకం వేధ పారాయణం రుద్రహోమం నిర్వహించ బడునని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆలయ ముఖ్య దాతలకు ఉధ్యోగులకు సన్మానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అలంకారర విధ్యుత్ దీపాలు ఆకర్షణీయ పూలతో ప్రత్యేయ అలంకారం యదావిధిగా ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## వీదికుక్కల దాడి నివారణలో కార్పోరేషన్ వైఫల్యం

బిజెపి ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు



**వరంగల్ జూన్12 ప్రభాతవార్త:**
ఇటీవల కాజీపేటలో బిహార్ బాలుడిపై వీది కుక్కలు దాడి చేయడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మరవక ముందే సోమవారం వరంగల్ బట్టల బజార్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై వీది కుక్కలు దాడి చేయడం అత్యంత భాధాకరం అని బిజెపి ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు. వీది కుక్కల దాడులు జరుగుతున్నా వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నగర్ మేయర్ దాడులకు నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని అన్నారు. నిత్య ఎక్కడో ఒక చోట కుక్కల స్వైర విహారం జరుగుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం అత్యతంత భాధాకరం అన్నారు. ప్రజల గోసను పట్టించుకోని ప్రభుత్వాలు కుప్పకూలడం చరిత్రలో చూసామని త్వరలో బిఆర్‌ఎస్‌కు నగర ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

## పూర్వ విధ్యార్థుల ఆత్మీయ పమ్మేళనం



**మామునూర్ జూన్12 ప్రభాతవార్త:**
పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సంధర్బంగా జిల్లా జడ్పి హైస్కూల్ కొండపర్తి 1988.89 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృంధం ఒకరినొకరు పలకరించుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుగా తమ స్కూల్‌కు వారి ఫ్యాన్లను బహుకరించారు. పాఠశాలకు మఖ్య అతిదులుగా హెచ్.ఎం పద్మలత గురువులు సదానందం, కొమురయ్య, ఆర్జీ భద్రయ్య, రాజయ్య, వార్డెన్ చంద్రయ్య పూర్వ విధ్యార్థుల గౌరవ అధ్యక్షులు కంజర్ల అశోక్ రావు, ఉపాధ్యాక్షులు మోహన్ రావు, రవ్వ శ్యామల, ప్రధాన కార్యదర్శి గబ్బెట ఎల్ల స్వామి, సంయుక్త కార్యర్శి ఏలెంద్ర, కోశాధికారి ఎన్నంపెల్లి శివ కుమార్, ఆర్గనైజర్స్ నారాయణ ఛారి, ముస్తఫా, మొగిళి మహెందర్, యాకయ్య, రమేశ్, కర్ణాకర్, పూర్వ విధ్యార్థులు పాల్గొన్నారు.

## సైకిల్ ఇచ్చి పెద్దమనసు చాటుకున్న ఎమ్మెల్యే నన్నపునేని

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలకు అండగా నిలవాలన్నదే లక్ష్యంగా నిలిచిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. తనను నమ్మి ఆశీర్వదించిన ప్రజలకు తనవంతుగా సేవ చేయాలి వారికి అండగా నిలువాలనే ఉద్దేశంతో నిరంతరం ఆపదున్న వారికి అండగా నిరుపేదలకు తోడుగా ఉంటాడు ఎమ్మెల్యే నన్నపునేని. పేదవారి కళ్లలో ఆనందం చూడటం తన ఆనందంగా బావిస్తాడు ఎందుకంటే తాను పేదరికం నుంచి వచ్చిన వ్యక్తిపేదల బాదలు తనకు తెలుసు అందుకే నేడు చింతల్ ప్రాంతానికి చెందిన సమిన 10వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్ కాలేజ్ వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు రవాణా సౌకర్యం లేక బాదుపడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమినకు కాలేజ్‌కు వెళ్లడానికి సైకిల్ కొనిచ్చి తన పెద్ద మనుసును చాటుకున్నారు. నరేందర్ ఇప్పటికి ఇలాంటి సహయాలు ఎన్నో చేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారంటూ చుట్టు ఉన్న జనాలు ఎమ్మెల్యేకు అభినందనల వర్షం కురిపించారు.






## ప్రజా ఉధ్యమ బహుజన నక్షత్రం కుసుమ జగదీష్

వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూన్ 12 ప్రభాతవార్త:**
ప్రజా ఉధ్యమంలో అమరుడు బహుజన నక్షత్రం కుసుమ జగదీష్ అకాల మరణం బిసి సమాజానికి తీరని లోటని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు విచారం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో జగదీష భౌతికకాయంపై పూల మాలతో అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరమార్శించి ప్రగాడ సంతాపం అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ భూస్వామి పెత్తందారుల నుండి విముక్తికై విధ్యార్థి దశ నుండే ఉధ్యమాలు చేసి ప్రశ్నించే గొంతుకగా మారి నక్సల్స్ బరిలో చేరి పేదల పక్షాన నిలిచి ఎన్నో పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. ఆ తర్వాత తెలంగాణ స్వరాష్ట్ర ఉధ్యమంలో చేరి రాజకీయ పోరాటంలో సమాజ చైతన్యం కోసం నిరంతరం ప్రయానించే దశలో వేగు చుక్కలా అమరుడైయ్యాడని అన్నారు. తన చిరకాల స్వప్నం మల్లంపల్లిని మండలంగా చేసిన ఘనత ఆయన ఆత్మకు శాంతిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడెపు వెంకటేశ్, సాగర్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్, తుమ్మ రమేశ్, అవినాష్, రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సఖి సెంటర్ ఆద్వర్యంలో మహిళలకు అవగాహన



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో వివో అంగన్వాడి టీచర్ నారగాని అనిత ఆద వ్యర్యంలో మహిళలకు సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసు వర్కర్ హరిత,పారామెడికల్ సరిత పాల్గొని సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలను,అందించిన సేవలను వివరించారు. సరో ్వదయ యూత్ ఆర్గనైజేషన్,మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల ద్వారా మహిళలకు కౌన్సిలింగ్ సహాయం,వైద్య సహాయం,పోలీసు సహాయం,తాత్కాళిక వసతి సహాయం,న్యాయ సహాయం ఐదు రకాల సేవలు ఉంటాయన్నారు.చట్టాలపై ప్రతి ఒక్క మహిళా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస,లైంగిక వేదింపులు,పని చేసే చోట వేదింపులు,అత్యాచారాలు ఇలాంటి వాటి నుండి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పని చేస్తుందని తెలపడం జరిగింది.సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తారని సమస్య వచ్చినపుడు 181 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం లభిస్తుందని అదే విదంగా 08702452112 అనే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా భాదిత మహిళలకు సహాయం అందించబడునని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీవోఏ అనూష పాల్గొన్నారు.

# జిల్లాకేంద్రంలో బంజారా భవనాన్ని ఏర్పాటు చేయాలి



**జనగామ కల్చరల్, జూన్ 12 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలో గిరిజనులకు బంజారా భవనం ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్ల కాలం గడుస్తున్నా ఇప్పటివరకు జిల్లాకేంద్రాలలో బంజార భవన్‌లో ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అలాగే జనగామ జిల్లా ఏర్పడి దాదాపుగా ఆరు సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా ఇప్పటివరకు బంజార భవనం ఏర్పాటు చేయలేదని ఆయన డిమాండ్‌చేశారు. జిల్లాకేంనరదంలో బంజార భవనం ఏర్పాటు చేయడంలో మంత్రి చొరవ తీసుకుని తొందరలో బంజార భవనం గిరిజనులకు అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వం గిరిజనులకు తీరని అన్యాయం చేస్తుందని తెలంగాన ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజన ఉత్సవాలు జరుపుకోవాలని చెప్పడం గిరిజన సంస్కృతి విభిన్నంగా సందర్భం లేకుండా పండుగలు జరుపుకోవాలనడమే గిరిజనుల మనోభావాలు దెబ్బతీయడమే గిరిజన అవసరం అన్నారు. లేనిసంస్కృతిని అలవాటు చేసే విధంగా సంస్కృతిని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకుంటు ప్రభుత్వం వ్యవహరిస్తుందని, జిల్లాలో గిరిజన తండాల్లో మౌలిక వసతి లేక గిరిజనులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం, చెప్పడం సిగ్గుచేటన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటిస్తే ఆరోజు నిజమైన గిరిజన సంస్కృతిగా ఉత్సవాలు జరుపుకుంటామని లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రతీ ఒక్కరు వ్యాయామం తప్పక చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 12 ప్రభాతవార్త :** మారుతున్న సమకాలీన పరిస్థితుల దృష్ట్యా ప్రతీ ఒక్కరూ వ్యాయామం తప్పక చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏసీపీ స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలోని పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయ తెలంగాణ 2కె రన్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రన్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియపరిచే విధంగా 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు నిత్యజీవితంలో వ్యాయామం ఒక నిత్యకృత్యంగా చేసుకోవాలని సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నుంచి ప్రారంభమై 2కె రన్ కొత్తగాంధీ విగ్రహం నుంచి ఫ్లై ఓవరన బ్రిడ్జి శివునిపల్లి వివేకానంద విగ్రహం మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు చేరుకుంది. అనంతరం ఇందులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సర్పంచ్ సురేష్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సీఐలు రాఘవేందర్, సంతోష్, ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, వినయ్‌కుమార్ ఇతర అధికారులు, యువకులు పాల్గొన్నారు.

## తేలుకాటుతో చిన్నారి మృతిపట్ల విచారం



**జఫర్‌గడ్, జూన్ 12 ప్రభాతవార్త :** మండలంలోని తీగారంలో తేలుకాటుతో చిన్నారి వైష్ణవి మృతిచెందిన ఘటనపై ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ విచారం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా చిన్నారి తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపై ఆగ్రమం వ్యక్తం చేశారు. ఎంతో అబివృద్ధి చేశామని డబ్బా కొట్టుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో తేలుకాటుకు కూడా వైద్యం అందించలేని పరిస్థితిలో ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దశాబ్ది ఉత్సవాల పేరిట వేలకోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేస్తున్న కేసీఆర్ సర్కార్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నియామకంపై నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నియోజకవర్గానికి ఒక వంద పడకల ఆస్పత్రి నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆస్పత్రిలో జనరల్ సర్జన్, జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్టు లేకుండా నెట్టుకొస్తున్నారని విమర్శించారు. వైద్యులు లేకుపోవడం వల్లనే చిన్నారి వైష్ణవి మృతిచెందిందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన రాజయ్య ఈవిషయమై ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చిన్నారి మృతికి నైతిక బాధ్యత వహిస్తు ఎమ్మెల్యేరాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. పాపమృతిపట్ల ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ప్రకటించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల నియామకంపై దృష్టిపెట్టాలని కోరారు. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జయపాల్‌రెడ్డి, జఫర్‌గడ్ మండల మాజీ జడ్పీటీసీ పట్టాపురిసదయ్యగౌడ్ పాల్గొన్నారు.

## బాధిత రైతు కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందచేత



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 12 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల కాలంలో పంజా భిక్షపతి అనే రైతు మృతిచెందడం జరిగింది. ఈసందర్భంగా సోమవారం మృతుడి పేరు మీద తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చిన రైతుభీమా రూ.5లక్షల విలువైన చెక్కును స్థానిక ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ మారపాక రవి గ్రామసర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, బాధిత రైతు కుటుంబ సభ్యులకు చెక్కును అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల పాలిట దేవుడని రైతు సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంటు అందచేస్తూ రైతులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, గ్రామ వార్డుసభ్యులు, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కారోబార్ ఎండి.సలీం, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాకయ్య కుటుంబానికి ఆర్థికసాయం



**చిల్పూర్, జూన్ 12 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామానిక చెందిన వెలిశాల యాకయ్య ఇటీవల మృతిచెందాడు. అతనితోపాటు చదువుకున్న 1998-99బ్యాచ్‌కు చెందిన తోటి పదవ తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈసందర్భంగా వారందరు కలిసి రూ.23వేల నగదును మిత్రుడు యాకయ్య పిల్లలకు సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## బ్రహ్మదేవునితో సమానమైన వృత్తి కుమ్మరి వృత్తి

**-కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి**



**జనగామ, జూన్ 12 ప్రభాతవార్త :** బ్రహ్మదేవునితో సమానమైన వృత్తి కుమ్మరి వృత్తి అంత పవిత్రమైన వృత్తి అని డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన కుమ్మరి శిక్షణ తరగతుల్లో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ భిక్షపతి హాజరై మాట్లాడారు. బ్రహ్మదేవునితో సమానమైన వృతినత కుమ్మరి వృత్తి మానవ జననం నుంచి మరణించే వరకు ప్రతి ఇంటికి అవసరమైన వృత్తి కుమ్మరి వృత్తి ముఖ్యంగా ప్రభుత్వాలు, కులవృత్తులను కుటీర సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని, కేసీఆర్ లాంటి మహనీయులు కులవృత్తులను పెంచి పోషించే విధానానికి తాను ఎల్లప్పుడు ధన్యుడై ఉంటానన్నారు. కార్యక్రమంలో జనగామ పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షులు మడికొండ నరసింహులు, జిల్లా కన్వీనర్ ఏనుగుతల సోమేశ్వర్, పట్టణ వృత్తిదారుల అధ్యక్షుడు భిక్షపతి పాల్గొన్నారు.

## అర్హతగల పాడిరైతులకు ముద్రలోన్లు



**జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :** జిల్లా పాడి రైతుల అభివృద్ధికోసం ముద్రలోన్లు ఇవ్వడం జరుగుతుందని చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్ అన్నారు. జనగామ పాలశీతలీకరణ కేంద్రంలో విజయ డైరీలో తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య రాష్ట్ర చైర్మన్ సోమభారత్ కుమార్, స్పెషల్ చీఫ్‌సెక్రటరీ ఆధార్‌సిన్హా సూచనల మేరకు జనగామ జిల్లాకేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్ ఫీల్డ్ ఆఫీసర్లు, రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ బ్యాంకు వారు రైతులకు ముద్ర లోన్ వివరాలు చెప్పి అలాగే లోన్ అర్హత గలవారికి కనిష్టంగా ఒక లక్షనుంచి గరిష్ఠంగా పది లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సుమారు 300మంది పాడి రైతుల నుంచి కేవైసీ డాక్యుమెంట్స్ తీసుకుని వారి యొక్క సీబిలన స్కోర్ చెక్‌చేసి లోన్ మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ జి.పధన్‌రాజ్ మాట్లాడుతూ ఇట్టి అవకాశం ఉపయోగించుకుని రైతులు బలోపేతం కావాలని కోరారు. సమావేశంలో జనగామ పాడి రైతుల చైర్మన్ జనగామ సోమిరెడ్డి, అలాగే బీఎంసీ యు సొసైటీ చైర్మన్లు, మేనేజర్లు, సూపర్‌వైజర్లు, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చండిక మాతా అమ్మవారికి వెండి శఠగోపం



**పాలకుర్తి జూన్ 12 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నం సింహస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా కొలువై ఉన్న శ్రీ చండిక మాత అమ్మవారికి మండల కేంద్రానికి చెందిన శ్రీ భవాని మెడికల్ స్టోర్స్ అధినేత అరూరి ఈశ్వర్, నరేష్, బజ్జూరి వెంకటరమణ, పవన్, భక్తులు అమ్మవారికి వెండి శఠగోపాన్ని ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సమక్షంలో సమర్పించారు.

# అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్రంలో మోదీ సర్కారు, రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్లు అన్ని వర్గాలకు అన్యాయం చేశాయని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని గుర్రాంపల్లి గ్రామంలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్-పల్లె పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అవలంబిస్తున్న దుర్మార్గపు వైఖరికి ప్రజలు విసుగు చెంది ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనుకుంటే నిరాశే మిగిలిందని చెప్పారు. విద్యుత్ ఛార్జిలను అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, రైతులు పండించిన ధాన్యం తరుగు పేరిట కోతలు విధించి రైతులకు అన్యాయం చేస్తున్నారని, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో, రాష్ట్రంలో నూటొక్క సమస్యలున్నాయని అన్నారు. ఇవన్నీ పరిష్కారమవ్వాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన అటుకుల రవీందర్ రెడ్డి, పిడుగు నిరాజన్, మాదిరెడ్డి తిరుపతి రెడ్డి, గొట్ల గణేష్, పాడి అనిల్ రెడ్డి, కొలిపాక ప్రశాంత్, బుర్ర విజయ్, పైడిపల్లి సందీప్, తోగారి అరవింద్, రెడ్డి రమేష్, గాదం రాకేష్‌తోపాటు 50 మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు యాట మల్లారెడ్డి, కదర్ల శ్రీనివాస్, పిన్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, మ్యాదగోని శ్రీనివాస్, మూల జనార్ధన్ రెడ్డి, పిడుగు రాజారామ్, అవినాష్, గన్నమనేని తిరుపతి రావు, బండ శ్రీనివాస్, కొమ్ము అభిలాష్ తదితరులున్నారు.

# బిసి కుల వృత్తిదారులకు లక్ష రూపాయల పథకం తెచ్చిన తంట

**- తహశీల్దార్ కార్యాలయం, మీసేవ కేంద్రాల వద్ద ప్రజల పడిగాపులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయల ప్రభుత్వ సహాయం ప్రకటించడం, అందుకోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అవసరం పడటంతో ప్రజలు తహశీల్దార్ కార్యాలయం, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఉదయం 10గంటలకు వస్తే సాయంత్రం 5గంటల వరకు పడిగాపులు కాస్తున్నారు. పథకం ప్రకటించినప్పటి నుంచి రోజుకు సుమారు మూడు వందల అప్లికేషన్లు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. దరఖాస్తు పెట్టుకున్నాక ఏడు పని దినాలలో దరఖాస్తు దారుడికి సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉండగా ఆయనను మా సిబ్బంది ఎప్పటికప్పుడు వీలైనన్ని సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసి అప్రూవల్ ఇస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవగాహన లేక దరఖాస్తు చేసుకున్న రోజే సర్టిఫికేట్ కావాలని ఆఫీస్ వద్దే ఉంటున్నారని, అలా ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. శని, ఆదివారాలు కార్యాలయానికి సెలవు దినాలు కావడంతో సోమవారం దరఖాస్తుదారుల రద్దీ పెరిగిందని అన్నారు. ఇక మీ సేవ కేంద్రాల విషయానికి వస్తే జనాల అవసరాన్ని ఆసరా చేసుకొని కొన్ని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు సర్వర్ డౌన్ ఉందని, తర్వాత రమ్మని చెప్తూ ప్రజలను పడిగాపులు కాపిస్తూ పని త్వరగా కావాలంటే డబ్బులు ఎక్కువ అవుతాయని సర్టిఫికేట్ అప్లికేషన్ కోసం అధిక డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ బిసి కుల వృత్తిదారులు లక్ష రూపాయల కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు సమీపిస్తుండటంతోనే ప్రజలు ఈ విధంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే గడువు పెంపు చేయాలని బిసి సంఘాల నాయకులు కోరుతున్నారు.



## జీవో నెంబర్ 8ని అమలు పరచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో రెండు వేల రూపాయలను పెంచుతూ ప్రకటన చేసి జీవో నెంబర్ 8ని అమలు పరచకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నాయకులు అన్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయినప్పటికీ అమలు పరచకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని, జూన్ 25 వరకు 2వేల రూపాయలు అమలు పరుస్తూ భోజన కార్మికులను ఫుల్ టైం వర్కర్స్‌గా గుర్తించి వారికి కనీసం ఇంకొక 3వేలు కలుపుతూ 6వేల రూపాయలు వేతనంగా ఇవ్వాలని, లేని పక్షంలో జూలై 1వ తేదీ నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు నిలిపివేసి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో నిరసనలు తెలుపుతారని హెచ్చరించారు.




## ఇండియా మిషన్ స్కూల్ కరస్పాండెంట్‌గా అంకరి కుమార్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల ఇండియా మిషన్ హైస్కూల్ కరస్పాండెంట్‌గా అంకరి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా అధ్యక్షుడు ఐజక్, ప్రధాన కార్యదర్శి జోనా గోపిలు అంకరి కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో మొట్టమొదటి స్కూల్ అయిన ఇండియా మిషన్ స్కూల్‌ను అందరి సహకారంతో పూర్వ వైభవం తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో హాస్టల్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇండియా మిషన్ డైరెక్టర్ మనోహర్, ఎఫ్ఈసి డైరెక్టర్ సుదర్శన్, పెద్దపల్లి ఫీల్డ్ సెక్రటరీ వాసాల డేవిడ్, కోశాధికారి కల్వల డిక్ పాల్గొన్నారు.

## ఇంటిపై రేకులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పూసాలకు చెందిన ఉస్తెం రమేష్ రాధ, ఉస్తెం రాజమ్మ నాలుగు రోజుల క్రితం ఊరికి వెళ్లగా, గుర్తు తెలియని దుండగులు ఇంటి రేకులపై పెద్ద బండలు వేసి ధ్వంసం చేశారు. రేకులకు పెద్ద రంధ్రాలు పడి పూర్తిగా పాడైపోయాయి. ఇంటిలోని కూలర్ పగలగొట్టారు. బాధితులకు ఆర్థిక నష్టం కలిగిందని కాంగ్రెస్ నాయకుడు ఇసద్ద తిరుపతి తెలిపారు. పూసాల ఐకెపి సెంటర్‌లో కొంత మంది యువకులు గంజాయి తాగుతూ మత్తుకు బానిసలై పోతున్నారని, వారే చేసి ఉంటారని పలువురు ఆరోపించారు.

## నేడు నియోజక వర్గ స్థాయిలో మహిళా సంక్షేమ దినోత్సవం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేడు మహిళా సంక్షేమ దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు, పెద్దపల్లిలోని రంగంపల్లిలో గల ఆర్ఆర్.గార్డెన్స్‌లో, గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆర్కె గార్డెన్స్‌లో, మంథని నియోజక వర్గంలో ఎస్ఎల్‌బి వర్కర్స్ హాల్‌లో ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నట్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## జూన్ 19 వరకు ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

**- ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహాచారి**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే గడువు తేదీ జూన్ 19 వరకు పొడగించినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ నర్సింహాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఆగస్టు 2023-24 విద్యా సంవత్సరం మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు తేదీ జూన్ 19 వరకు పొడగించామని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు వీలయినన్ని ఎక్కువ ఐటిఐలలో, ఎక్కువ ట్రేడ్‌ల యందు ఆప్షన్స్ ఇచ్చుకోవాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారిణీలను అభినందించిన జెఎన్‌టియుహెచ్ ప్రిన్సిపల్



రామగిరి-ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్‌లో బాస్కెట్‌బాల్, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతులు సాధించిన బాలికలను జెఎన్‌టియుహెచ్ మంథని ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డిలు అభినందించారు. హుజురాబాద్‌లోని కిట్స్ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంజనీరింగ్ కళాశాల స్పోర్ట్స్ ఫెస్ట్‌లో హైదరాబాద్,వరంగల్,ఖమ్మం,కరీంనగర్,నిట్ కళాశాల లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో నిత్యం ప్రాక్టీసు చేసి విజేతలుగా నిలవాలని ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి లు బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బదిలీ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా కేటికే ఓసీపీ 02 ఫిట్ ఇంజనీర్‌గా పనిచేసి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళుతున్న యాదయ్యను సోమవారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏరియా యాక్టింగ్ జీఎం కవీంద్ర శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సింగరేణి అధికారులు రామలింగం, జోతి, ఎన్‌విరావు, జివిఎల్ ప్రసాద్, అజ్మీర తుకారాం, రామక్రిష్ణారెడ్డి, రాజగోపాల్, బి కృష్ణప్రసాద్, డాక్టర్ పద్మజ, రజనీ, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదు దారులకు న్యాయం చేయాలి

*భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త*



పోలీస్‌స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల సమస్యల పట్ల విచారణ చేపట్టి చట్టపరంగా బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 14 మంది బాధితుల నుండి పిర్యాదులను స్వీకరించారు. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించటంతో పాటు బాధితులకు న్యాయం చేయటంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## 2కే రన్‌లో విజేతలుగా నిలిచిన పలిమెల మండల యువకులు

*పలిమెల, జూన్ 12, ప్రభాతవార్త*

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి పోలీస్ ఆధ్వర్యంలో 2కే రన్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు పలిమెల మండలం నుండి దాదాపుగా 40మంది యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినందుకు గాను పలిమెల ఎస్ఐ అరుణ్ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పోలీస్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ఎస్‌పి, కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు. 2కే రన్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన 5మందికి ప్రైజ్‌తో పాటు మిగతా వారికి మెడల్స్‌ను అందజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను మండల యువత, విద్యార్థులకు, విజేతలుగా నిలిచిన పలువురికి పలిమెల ఎస్ఐ అరుణ్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణ రన్ విజయవంతం

### పెద్ద ఎత్తున హాజరైన యువత

*భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2కే రన్ కార్యక్రమంను భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ సురేందర్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభం అయి పట్టణంలో కొనసాగి తిరిగి స్టేడియంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ శాంతి భద్రతల అదుపులో ఉంటేనే సమాజంలో ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని, అలాగే పెట్టుబడులు వస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధి, సంక్షేమ రంగంతో పాటు పోలీసింగ్‌లో కూడా దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిందని అన్నారు. అవతరణ దినోత్సవాలను ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని,



ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న అనంతరం సాధించిన ప్రగతిని నలుదిశలా చాటేలా ఏర్పాటు చేసుకుంటున్న ఈ ఉత్సవాలలో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందన్నారు. ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కే రన్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, కిషోర్‌కుమార్, సీఐ రాంనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు

*భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త*

పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 14 నుండి 22 వరకు నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మ్ము నాయక్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి 12.50 వరకు భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో నిర్వహించటం జరుగుతుందని, ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను అమర్చినట్లు, పరీక్షల నిర్వహణకు ఛీఫ్ సూపరెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్‌లను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణ విషయంలో సందేహాలు ఉన్నవో 9885461305 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రజా సమస్యలపై కొనసాగిన మండల సభ

*కాటారం, జూన్ 12, ప్రభాతవార్త*




కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి మండల సభలో ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు తమ బాణీని వినిపించారు. రైతులు, ఎరువులు, విత్తనాలు, త్రాగునీరు, విద్యుత్తు ఇతరత్రా సమస్యలపై మండల సభలో చర్చ జరిగింది. ఈమండల సభలో వైస్ ఎంపిపి చీర్ల తిరుమల, ఎంపిటీసీలు తోట జనార్ధర్, జాడీ మహేశ్వరి, మహేష్ రవీందర్ రావు, బాసాని రవి, హట్కర్ రూపాదేవి, ఉడుముల విజయ లక్ష్మీ, మండల కో-ఆప్షన్ సభ్యులు హాజీజ్, సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, రమేష్ రెడ్డి, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా తోట కోటేశ్వర్

*కాటారం, జూన్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా నవభూమి రిపోర్టర్ తోట కోటేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఐజేయూ ద్వితీయ మహాసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈమేరకు కాటారం మండలకేంద్రమైన గారేపల్లి గ్రామానికి చెందిన తోట కోటేశ్వర్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా కోటేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుంచి డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :*

నేటి నుంచి జూలై 14వ తేదీవరకు కేయూ పరిధిలో డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు రెండు సెషన్‌లలో, మొదటి సెషన్ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల మధ్య, రెండవ సెషన్ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల మధ్య నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లోని 131పరీక్షా కేంద్రాల్లో, 1,81,286మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు, దీనికి సంబంధించిన ఏర్పాట్లు అన్ని చేసినట్లు, వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో కూడ చూడవచ్చు అని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సమ్మెనోటీస్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలని చెప్పి సోమవారం కేయూ రిజిష్టర్ అయిన ప్రొ.టి.శ్రీనివాసరావుకు తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ నుంచి సమ్మెనోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, జేఏసీ నాయకులు జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్లెక్కల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# నడక అన్ని విధాల మేలు చేస్తుంది

మహబూబాబాద్, జూన్12, (ప్రభాతవార్త)

దైనందిన జీవితంలో నడకతో మానసిక ఉల్లాసాన్ని పెంచుకొని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియం నుండి మదర్‌థెరిస్సా విగ్రహం వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణ సాధించేందుకు మనమందరం ఆరోగ్యవంతులుగా అన్నిరంగాలలో ఉన్న అన్నివర్గాల వారిని కలుపుకొనిపోయే విధంగా 2కె రన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు.

-ఎస్పీ శరత్‌చంద్రపవార్ మాట్లాడుతూ: వ్యాయామం వలన ఉల్లాసంగా ఉంటామని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండి ఎక్కువకాలం మనుగడ సాధిస్తామన్నారు.





-ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ:

- ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో ప్రజలకు దగ్గరవడమే కాక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అందిస్తున్నామన్నారు. యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మానసికంగా, శారీరకంగా ఉత్తేజపరుస్తూ ఉండడం అభినందించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి అనిల్, క్రీడాకారుల అసోసియేషన్లు, పట్టణ, నియోజకవర్గ ప్రజలు, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

మరిపెడ, జూన్12, (ప్రభాతవార్త)



ప్రజల భాగస్వామ్యంతోనే సిఎం కేసీఆర్ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేశారని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటికేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో మున్సిపల్‌కేంద్రంలోని కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు 2కె రన్‌ను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం 500జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాలన్ని అధ్వన్నంగా ఉండేవన్నారు. వికలాంగులకు రూ.వెయ్యి పెన్షన్ పెంచడం జరిగిందని గుర్తుచేశారు. బీసీకులాలు ఆర్థికంగా ఎదిగేందుకు లక్ష రూపాయల రుణ సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, డిఎస్పీ రఘు, సిఐ సాగర్, ఎస్సై పవన్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ప్రియురాలి ఆత్మహత్య

కురవి, జూన్12, (ప్రభాతవార్త)

ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని ప్రియురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని నేరడ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నేరడ గ్రామంలో నివాసం ఉండే సాతర్ల భవ్య(22), రుద్రారపు వినయ్(28) గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవలి కాలంలో వారి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో భవ్య వినయ్ ఇంటికి వెళ్లి నన్ను పెళ్లి చేసుకుంటావా లేదా ప్రశ్నించడంతో విషయం పెద్దమనుషుల దాకా వెళ్లింది. దీంతో పెద్దమనుషులు రేపు మాట్లాడుదామని చెప్పి ఇరు కుటుంబాలను పంపించారు. దీంతో క్షణికావేశానికి లోనైన యువతి ఆదివారం ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో కోపోద్రిక్తులైన యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు యువకుని ఇంటిపై దాడిచేసి సామాగ్రిని ధ్వంసం చేశారని సమాచారం. మృతదేహంతో యువకుని ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. కాగా కూతురు మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బివిఎఫ్ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జూన్12 (ప్రభాతవార్త):


బహుజన్ వాలంటరీ ఫోర్స్(బివిఎఫ్) శిక్షణ తరగతులను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని బివిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాకేష్ కోరారు. సోమవారం ఇక్కడ బిఎస్పిపార్టీ మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆరోగ్యానికి హాని కలిగించే ధూమపానం, మద్యపానానికి యువత దూరంగా ఉండాలని కోరారు. శిక్షణ తరగతుల ద్వారా శరీరదారుఢ్యం, వివిధ కాంపిటేషన్ పరీక్షలకు ఫిట్‌నెస్ పెంచేందుకు సంస్థద్వారా ఎంతో ఉపయోగపడుతాయని సూచించారు. యువత దశా దిశా నిర్దేశానికి ఎంతో గానో ఉపయోగపడే శిక్షణ తరగతులు యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బిఎస్పి ఇల్లందు ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాప్, మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, నాయకులు ఇస్లావత్ చిన్న, గాంధి, జీవన్, వాసు, రామ్‌కుమార్, వాగ్య, నరేష్, సంపత్, మల్లీ, తదితరులున్నారు.

## గౌడకులస్తులకు సంక్షేమపథకాలు వర్తింపచేయాలి

గార్ల, జూన్12 (ప్రభాతవార్త):

బిసిలకు రుణాలుప్రకటించినరాష్ట్రప్రభుత్వం గౌడకులస్తులను విస్మరించిందని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో గౌడకులస్తులను చేర్చి ఆర్థికంగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మందారవిగౌడ్, కోలాకుమార్‌గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిరుణ పథకాల్లో గౌడకులస్తులను చేర్చాలని డిమాండ్ చేసు ్తిక్కడ ప్రదర్శన ధర్నా నిర్వహించిఅనంతరం అధికారులకు వినతిపత్రాలుఅందించారు. ఏజన్సీలో కూడ సొసైటీలను పునరుద్ధించాలని 50సంవత్సరాలు నిండిన గౌడ కులస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.బిసిలకు ప్రకటించి రుణాలలో గౌడకులస్తులను చేర్చి ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేయా లని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కత్తిసత్యం, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, కందునూరి శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్, మోత్కూరి సమ్మయ్య, బూర్గ సతీష్, కందునూరి ఉమామహేశ్వరావు, తోడేటి సత్తి, కందునూరి ఈశ్వర లింగం, నానిగౌడ్,నాగరాజు,సమ్మయ్య,రాంబాబు లున్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## 14నుండి పోలీస్ ఉద్యోగాల సర్టిఫికెట్ వెరిఫికేషన్

మహబూబాబాద్, జూన్12, (ప్రభాతవార్త)



పోలీస్ ఉద్యోగాల కోసం రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 14 నుండి 26వరకు సర్టిఫికెట్ వెరిఫికెషన్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ శరత్‌చంద్రపవార్ సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 7034మంది ఉద్యోగార్థుల యొక్క సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రతిరోజు 600మందివి చేయడం జరుగుతుందన్నారు. వెరిఫికేషన్‌కు వచ్చే అభ్యర్థులు తమకు నిర్దేశించిన తేదీలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్స్ క్యాస్ట్, ఈడబ్ల్యూఎస్, ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్, ఆధార్‌కార్డు, పుట్టినరోజు సర్టిఫికెట్, లోకల్/నాన్‌లోకల్ రెసిడెన్షియల్ సర్టిఫికెట్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, ఎన్‌సిసి సర్టిఫికెట్స్, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని ఒరిజినల్స్ తోపాటు జీరాక్స్ కాపిలను తీసుకరావాలన్నారు. అభ్యర్థులందరు సకాలంలో వచ్చి జిల్లా పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.

## డోర్నకల్ ప్రజలే నా దేవుళ్ళు



మరిపెడ, జూన్12, (ప్రభాతవార్త)

డోర్నకల్ ప్రజలే నాదేవుళ్ళు వీరికోసం గత 43ఏళ్లుగా క్షేత్రస్థాయిలో ఉండి సేవ చేస్తున్నానని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోఇన రూప్‌సింగ్ తండా, చాపలతండా, వెంకంపాడు, పాంబంద తండా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. డోర్నకల్ ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు. ప్రజల ఆశీర్వాదమే నా బలం అని, ప్రజలను ఓట్లు అడిగే హక్కు నా ఒక్కడికే ఉందన్నారు. వలసవచ్చి పోయేవారి మాటలు నమ్మొద్దన్నారు. ఉదయం పల్లపుల్ల వేసుకొని నా ఇంటికి వచ్చిన వారికి పనిచేసి పెట్టానని గుర్తుచేశారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, సొసైటీ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, వెంకన్న, కుడితి మహేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కురవి, జూన్12, (ప్రభాతవార్త)



గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన కురవిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రామునాయక్ కథనం ప్రకారం.. [illegible]వి మండలకేంద్రంలోని నర్సరి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడన్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు కురవి పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

*నెల్లికుదురు (తొర్రూరు రూరల్), జూన్12, ప్రభాతవార్త*




భారత ప్రధాన నరేంద్రమోడి సుపరిపాలన 9ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా బిజెపి చేపట్టిన మహాజన్ సంపర్క అభియాన్‌లో భాగంగా ఈ నెల 15న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని బిజెపి కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమ వారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ సభకు దేశ హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతున్నారని బిజెపి శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మం సభ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించే అధికారం ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపి నివురుగప్పిన నిప్పులా ఉందని ఖచ్చితంగా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, పూసల శ్రీమాన్, కుర్ర శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పల్లె కుమార్, బొచ్చు సురేష్, రవి, రాములు, రాంమోహన్‌రెడ్డి, నరేందర్, రవిబాబు, యాకయ్య, రాజేష్, రాజ్‌కుమార్, అనిల్, శ్రావణ్, వినయ్, నవీన్, సంతోష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**-మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్**

*ఇనుగుర్తి, జూన్ 12, ప్రభాతవార్త*

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బానోతు సూర్యనాయక్ తండ్రి బాలునాయక్ మృతిచెందిన విషయం తెల్సుకున్న మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ మృతదేహాన్ని సందర్శించి,పార్టీ కండువకప్పి,పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి,కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రేస్ అధ్యక్షులు బైరు అశోక్,నాయకులు బాబురావు, సతీష్, పిఏసిఎస్ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి,చందు నాయక్, అయ్యగారిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జనార్ధన్,ఉప సర్పంచ్ శ్యామ్,ఇనుగుర్తి గ్రామశాఖ ఉపాధ్యక్షులు వెంకన్న, వార్డు సభ్యులు రవీందర్‌రెడ్డి,యాదగిరి, వినోదు, యాకయ్య,సలీం,యాకయ్య, వెంకన్న, యాకన్న, ఎండి సలీం,నబీ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్‌లపై చర్యలు తీసుకోవాలి

*నెల్లికుదురు (తొర్రూరు రూరల్), జూన్12, ప్రభాతవార్త*



డివిజన్‌కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అనుమతుల్లేకుండా వాటర్‌ప్లాంట్స్ నడుపుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గంగోత్రి వాటర్‌ప్లాంట్ నిర్వహకురాలు సరోజ సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణంతోపాటు గ్రామాల్లో చాలాకాలంగా అనుమతి లేకుండా వాటర్‌ప్లాంట్ నిర్వహిస్తున్నారని గతంలో తహశీల్దార్, ఆర్డివో, మున్సిపల్ కమీషనర్‌లకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై లోకాయుక్తలో కేసు నడుస్తుందని అయినా నిర్వహకులు ఇష్టంవచ్చినట్లు పాంట్లు నిర్వహిస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## సిఎంఆర్ చెక్కులను పంపణి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని 36వార్డు లబ్ధిదారులకు సిఎంఆర్ చెక్కులను వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అంద జేశారు.సోమవారం ప్రగతి నగర్ చెందిన అది రెడ్డికి 37500, చొక్కి తిరుపతికి 14వేలు కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సిఎంఆర్ లబ్ధిదారులకు మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరువతో త్వరగా మంజురు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సిఎంఆర్‌కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి శ్రీనివాస్, గజావాడ ప్రభకర్, పిల్లా మహెందర్, బొట్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

## సిఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు జర్నలిస్టుల పాలాభిషేకం

*నెల్లికుదురు(తొర్రూరు రూరల్), జూన్12, ప్రభాతవార్త*



జర్నలిస్టుల సొంతింటికలను సాకారం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రుణపడి ఉంటామని ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్‌గౌడ్, జలగం శేఖర్‌లు అన్నారు. ఇటీవల తొర్రూరు జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయించడాన్ని హర్షిస్తూ సోమవారం సిఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల స్థితిగతులను గుర్తించి వారిబతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకున్న ఏకైక వ్యక్తి మంత్రి దయాకర్‌రావు అని కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల కేటాయించిన ఘనత మంత్రి దయాకర్‌రావుకే దక్కుతుందన్నారు. తొర్రూరు పాత్రికేయులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయిస్తానని మాట ఇచ్చి మంత్రి మాటకు కట్టుబడ్డారని అన్నారు. తొలిదశలో 40మందికి కేటాయించగా రెండవ విడతలో మరికొంతమందికి రానున్నాయని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవరకొండ కృష్ణప్రసాద్, వెంకటరమణ, రమేష్‌గౌడ్, యాదగిరి, సదాశివరావు, శ్రీనివాస్, రాము, నారాయణరాజు, కృష్ణ, యాకన్న, రాంబాబు, శ్రీకాంత్, కృష్ణ, శంకర్, ఏకాంతం, భాస్కర్, రవి, మహేష్, రామూర్తి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు సేవించి ఆత్మహాత్య

*ఇనుగర్తి, జూన్ 12, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ఓవ్యక్తి పురుగుమందు సేవించి ఆత్మహాత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై తిరుపతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల కేంద్రానికి చెందిన సంగెం శ్యాం (38) వృత్తి వ్యవసాయం ఈ క్రమంలో వ్యవసాయం కోసం చేసిన అప్పులకు మనస్థాపం చెందిన తనపొలం వద్ద పురుగుల మందు తాగిన విషయం ఎవ్వరు గమనించకపోవడంతో పొలం వద్దనే మృతిచెందాడని తండ్రి సూరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నకిలీ విత్తనాలు,పురుగుమందులు విక్రయిస్తే చర్యలు

*నెల్లికుదురు, జూన్ 12,ప్రభాతవార్త*



నకిలీ విత్తనాలు,పురుగుమందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు వేధికలో మండలంలోని విత్తన డీలర్లు,పర్టీలైజర్సు దుఖానాల నిర్వాహాకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం విత్తనాలు సీజన్ ఐనందున విత్తన డీలర్లు ఏలాంటి నకిలీ విత్తనాలకు తావివ్వరాదని,ఎవ్వరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారి షాపులతోపాటు నిర్వాహాకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు ఇవ్వాలన్నారు. విత్తనాలు,పురుగుమందులపై పలు సూచనలు సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి,విత్తన డీలర్లు,ఏఈఓలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ

*నెల్లికుదురు, జూన్ 12,ప్రభాతవార్త*



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు ఏకరూప దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు స్థానిక ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు.సోమవారం మండలంలోని నైనాల ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక ఇంచార్జీ ఎంఈఓ రామునాయక్‌తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఎచ్‌ఎం గాయపు లింగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సర్కారు బడుల్లో ప్రభుత్వం విద్యార్థులకోసం అన్ని వసతులను కల్పిస్తుందని,తల్లితండ్రులు ఈ విషయాన్ని గ్రహించి తమతమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించి ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ సాయిలు,ఉపాద్యాయులు రాజు, రాజశేఖర్, సమ్మరాజు, రాజన్న, జంపయ్య, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ సుధాకర్,ఏఎస్ సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం...

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారినఇ దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బిఆర్ఎస్‌ను ఎదిరించే సత్తా బిజెపికే ఉంది



గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో కుటుంబ పాలనను కొనసాగిస్తు అప్పుల తెలంగాణాగా మార్చిన బిఆర్ఎస్ పార్టీని ఎదిరించే సత్తా బిజెపికి మా త్రమే ఉందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎన్ శ్రీవర ్ధన్‌రెడ్డి అన్నారు. ఈనెల 15న ఖమ్మంజిల్లా కేం ద్రంలో నిర్వహించనున్న బిజెపి భారీ బహిరంగ సభ నేపథ్యంలో మండలస్థాయిలో సన్నాహక సమావేశం నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ర ్టంలో బిఆర్ఎస్‌కు ప్రతా ్యమ్నాయంగా బిజెపి వైపు చూస్తున్న ప్రజలకు ఖమ్మం బహిరంగ సభ భారీ భరోసాను ఇవ్వనుందన్నారు. కేంద్రం హోంమంత్రి అమిత్‌షా హాజరు కానున్న ఖమ్మం బహిరంగ సభను పెద్దెత్తున విజయవంతం చేసే దిశగా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళుతున్నారన్నారు. ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగమార్చ్ నిరసన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రజలు పెద్దెత్తున తమ మద్దతునిచ్చారన్నారు. ఇదే క్రమంలో జిల్లా కేంద్రంలో జరగనున్న బహిరంగసభ పూర్తి స్థాయిలో విజయవంతం కానుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో గెలుపే లక్ష్యంగా బిజెపి పని చేస్తున్నదన్నారు. తొమి ్మదేళ్ల పాలనలో ప్రధాని మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన సుపరిపాలన గురించి ప్రజల ముందుకు తీసుకువెళుతూనే ఇదే తొమ్మిదేళ్లల్లో తెలంగాణా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కొనసాగించిన కుటుంబ పాలన, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు లక్ష మందిని తరలించడమే లక్ష ్యంగా పెట్టుకోవడం జరుగుతున్నదని, ఈ సభ తర్వాత రాష్ట్రంలో ఓ రాజకీయ చర్చకు తెరలేవనున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని, పార్టీ పేరుతో గెలిచిన వారంత మళ్లీ బిఆర్ఎస్‌లోకే చేరిన చరిత్రను ప్రజలు మరచిపోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణా ప్రజలు బిజెపిపై భరోసా పెట్టుకున్నారని అన్నారు. మండలం నుండి కూడా ఖమ్మం సభకు పెద్దెత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, వల్లభ వెంకటేశ్వర్లు, గుగులోతు రాంబాబు, చెల్పూరి శ్రీశైలం, మేర్గు మల్లయ్య, గుండెబోయిన మల్లేష్, పడాల నాగరాజు, బానోతు భాస్కర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బిసి రుణాల కొరకు ధరఖాస్తులు చేసుకోండి

గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వం వెనకబడిన తరగతుల సహకార సంఘం ద్వారా బిసి కుల వృత్తిదారులకు అందజేస్తున్న రుణ సహాయం కొరకు మండలంలోని బిసి కుల వృత్తిదారులు ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ రోజారాణి కోరారు. అర్హులైన వారికి ప్రభుత్వం ద్వారా రూ.లక్ష రుణసాయం లభిస్తుందన్నారు. ఆధార్‌కార్డు, ఆహార భద్రతాకార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఆన్‌లైన్ ద్వారా తమ ధరఖాస్తులను ఈనెల 20 లోగా అందజేయాలని కోరారు.

## జెడ్పీ చైర్మన్ మృతి పట్ల సంతాపం

గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని గూడూరు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన మృతి పట్ల కాసిం తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. జగదీశ్వర్ ఆత్మకు శాంతి చేకూరాలని, శోక తప్తులైన ఆయన కుటుంబ సభ ్యలకు భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని కలిగించాలని అన్నారు.

## ఉపాధిహామీ అవినీతిపై విచారణ చేయాలి

గంగారం, జూన్ 12, ప్రభాతవార్త

గంగారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనుల్లో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేసారు. ఉపాధిహామీ లబ్దిదారులకు డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మండలంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఉపాధిహామీ సోషల్ ఆడిట్‌కు సంబంధించి గ్రామపంచాయతీల వారీగా కొంతమంది ప్రవేటు వ్యక్తులను పురమాయించిన ఉపాధిహామీ అధికారులు ఉపాధి పనుల చెల్లింపులకు సంబంధించి గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేనట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, ఉపాధి పనులు చేసిన వారి వద్దకు వెళ్లి వారికి డబ్బులన్నీ ముట్టినట్లుగా వారు తీసుకున్నట్లుగా సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. మండలంలోని ఉపాధి కూలీలకు సగం మందికి పైగా వారు చేసిన పనులకు పేమేంట్లు జరగలేదన్నారు. సంతకాలు చేయకుంటే జాబ్‌కార్డులు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకంగా ఉందని ఆయన ఆరోపించారు. మండలంలో సోమవారం నామమాత్రంగా నిర్వహించిన గ్రామసభల్లో ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని తీర్మానాలు చేయించి మండల ఫోరమ్ నిర్వహణకు కూడా తేదీలు ఖరారు చేసారన్నారు. దీనిని ధృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై సమగ్ర విచారణ చేయించి కూలీలకు డబ్బులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ ధృష్టికి కూడా తీసుకెళతమాని అన్నారు. ఈ సమావేశంలో తుడుండెబ్బ నాయకులు పడిగె మంగయ్య, పెనక వెంకన్న, సోలం రాకేష్, ఇరుప సాగర్, కొమ్మయ్య, తాటి సునీల్, సాంబశివరావు పాల్గొన్నారు.

## కుసుమ జగదీష్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మండల దండుగుల మల్లయ్య

తాడ్వాయి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జగదీష్ చిత్రపటానికి తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉద్యమ వీరుడా జోహార్లు జోహార్లు అంటూ మండల ప్రజలు కార్యకర్తలు నినాదించారు. మండల ప్రజానీకంతో జగదీష్‌కు ఉన్న అనుబంధం అనుబంధాలు సాధారణమైనవి కావని వార్త వినగానే భారీ ఎత్తున కార్యకర్తలు మానవ దృక్పథంతో జగదీష్ అన్నను కడసారి చూసేందుకు మల్లంపల్లికి వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు బంగారి సాంబయ్య, జైపాల్ రెడ్డి, రఫీ, సలేందర్, వసంతరావు, రతన్, సోషల్ మీడియా ఇంచార్జ బందెల తిరుపతి, సాంబయ్య పాల్గొన్నారు.



## సానిటేషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు



జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ సానిటేషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ఎన్నికలు అధికారికంగా యూనియన్ షెడ్యూల్ ప్రకారం బీఆర్‌టీయు (భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా గంధమాల మల్లేశ్, గౌరవ అధ్యక్షులుగా మల్లిగారి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కొయ్యడ వెంకటస్వామి, గడిపె ప్రవీణ్, నాగిళ్ల నాగరాజు, కోశాధికారిగా పులి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శాదరాజు లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ మూడుసంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్‌తో కలిసి ప్రభుత్వం ద్వారా ఎల్లవేళలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మల్లేశ్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్మికుల సమస్యలపై ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా వారి హక్కులకోసం కృషిచేస్తానని తెలిపారు.

## కుసుమ జగదీష్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:



ఆదివారం ఉదయం ములుగు జెడ్పి చైర్మన్, పార్టీ అధ్యక్షులు కుసుమ జగ దీష్ గుండెపోటుతో అకాల మరణం పొందిన విషయం తెలిసిందే. కావున సోమవారం రామన్నగూడెం, కోయగూడ ఎల్లపూర్ ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్ అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకి శాంతి కలగా లని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సీనియర్ నాయకులు ఎగ్గడి కోటయ్య, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, పల్లా రఘు, ఇట్టెం నాగరాజు, దొడ్డ కృష్ణ, గద్దె జయ కృష్ణ, చిట్టం ఆదినారాయణ, గడ్డం శ్రీను, పోతురాజు కుమార్‌స్వామి, గార రమేష్, మల్లయ్య, చల్లా రమాదేవి పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులసంఘ అధ్యక్షునిగా గొడుగు సంజీవరాజు



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 12 ప్రభాతవార్త :

మండలంలోని మీదికొండ గ్రామ ముదిరాజ్ కులసంఘం అధ్యక్షునిగా గొడుగు సంజీవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కాయితాల శ్రీనివాస్, గొడుగు వెంకటయ్య, కాయితాల రామకృష్ణను ఎన్నుకోవడం జరిగిందన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంజీవరాజు మాట్లాడుతూ సంఘ పురోభివృద్ధికి కృషి చేస్తానని తవెలిపారు. ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను కులస్తులకు చేరేవిధంగా పాటుపడుతానన్నారు తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెద్దమ్మ తల్లి గుడి కమిటీ అధ్యక్షునిగా చాతరబోయిన మధుసూదన్, ఉపాధ్యక్షులుగా శాగ రాజు, కాయితాల చిరంజీవి, గొడుగు రమాకాంత్, శాగ రమేష్, చాతరబోయిన శ్రీనివాస్, మారబోయిన నర్సయ్య, జంగిటి సాంబరాజు ఎన్నికయ్యారు.

## పేద కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

చిల్పూర్, జూన్ 12 ప్రభాతవార్త :



మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి సుగుణమ్మ కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్‌రాజు సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా వారికి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ భూముల నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు రవినాయక్, గార్లగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు రాజు, గ్రామశాఖ కార్యకర్తలు కృష్ణ, తిరుపతి, బాలు, భిక్షపతి, భాస్కర్‌కుమారన, మహేష్‌కుమారన, అనిల్, భూక్యరాజు, దుబాయ్‌రాజు, వీరన్న, గొల్లపల్లిరాజు, జీడి భిక్షపతి, బానోతు హుస్సేన్, మారపాక అరవింద్, వడ్లూరి రాజయ్య, ధరావత్ బాబురామ్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో దోపిడిపై రైతుల ఆగ్రహం



**నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త**

ధాన్యాన్ని తరుగు పేరుతో నిర్వాహకులు దోపిడి చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానిక ముగ్ధుంపురంలో ఐకేపి కేంద్రం వారు శ్రీరామ ధాన్య విత్తన సంఘం వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వరిధాన్యం బస్తా ఒక్కొంటికి 42 కేజీల చొప్పున కాంట బెట్టి,రెండు కేజీల తరుగుతో నికరం 40 కేజీల చొప్పున ఇవ్వడం జరిగింది.కానీ రైస్ మిల్లు యజమాని మరియు ఐకెపి సెంటర్ వారు కుమ్మక్కై రైతులకు మూడు కేజీల చొప్పున తరుగుతీస్తూ 39 కిలోలకు డబ్బులు కట్టిస్తూ ఉండడంతో విసయం తెలసుకున్న రైతులు ఐకెపి సెంటర్‌లో యాజమాన్యాన్ని నిలదీస్తూ,గత 15 రోజుల క్రితం కంటాలు వేసే సమయంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, అధికారులు మరియు స్థానిక ఎస్సై వచ్చి తరుగు రెండు కేజీలకు ఎక్కువ చేయకూడదని చెప్పి పోయినారు,కానీ మూడు కేజీల చొప్పున తరుగుతీస్తున్న సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నీ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఫోన్ చేసి విషయం చెప్పగా ఎమ్మెల్యే రైస్ మిల్లు యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ అన్ని సెంటర్లలో మూడు కేజీలు తరుగు తీస్తున్నారని మీరు కూడా సైలెంట్గా ఉండాలని బిఆర్ఎస్ నాయకులకు తెలియజేయటం వారు సైలెంట్‌గా ఉండిపోయారు. సోమవారం ఐకెపి సెంటర్ యజమాన్యంను రైతులు అడగగా మాకు ఏలాంటి సంబంధం లేదని,ఎమ్మెల్యే మరియు మిల్లర్ వారు తెలిపిన విధంగా మేము తీసుకున్నామని మాకుఏలాంటి సంబంధం లేదని సమాధానం తెలియజేయడంతో రైతులు నెక్కొండ రోడ్డు నందు ధర్నా చేయగా స్థానిక ఎస్సై వచ్చి రైతులకు భరోసాగా ఉంటారని తెలయజేసి ధర్నా విరమించుకోమని తెలియజేసి,ఐకెపి సెంటర్ యజయాన్యాముతో చర్చలు జరిపి తరుగు రెండు కిలోల వరకే తీసుకోవాలని,లేదా మీపై కఠిన చర్యలు తీసుకుంటామని సాయంత్రం లోపు ఈ సమస్యకు పరిష్కారం చేయాలని వార్నింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామంలోని రైతులు ఐకెపి సెంటర్ యజమాన్యంపై, న్యూ ముబారక్ ఇండస్ట్రీట్ యజమాని పై చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఫిర్యాదు యేస్తూ పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ చీకటి స్వరూప ఒదయ్య గౌడ్, రైతులు మండ కార్తీక్ గౌడ్, నాంపల్లి వెంకన్న, అల్లి అశోక్, సరికొండ శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, కుమారస్వామి, కోల రవి కుమార్, మల్లయ్య చారి, సర్ధార్, విజయ్, సతీష్, సాంబయ్య, బాలు, కట్టయ్య, అశోక్, కిషన్ రావు, సత్య కొమురయ్య, సమ్మయ్య, బాలరాజు, స్వామి, సూర్య, లక్మ గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 15 నాటికి సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి

**భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త**

జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం జూలై 15 నాటికి పూర్తి చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులకు నిధుల సమస్య లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన చివరి దశ పనులను పూర్తి చేయాలన్నారు. ఆగస్టు మొదటి వారంలో సీఎం కేసిఆర్ సమయం తీసుకోని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదే విధంగా మెడికల్ కాలేజి నిర్మాణ పనులను సైతం పూర్తి చేయాలని, ఆగస్టులో మెడికల్ కాలేజి సీట్ల కౌన్సిలింగ్ ఉంటుందని, ఆ నెల చివరలో తరగతులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డిఈఓ పాఠశాల సంధర్శన

### ఒక్క విద్యార్ధికూడ హాజరు కాకపోవడంతో అగ్రహం

**నెల్లికుదురు, జూన్ 12, ప్రభాతవార్త**

పాఠశాలలు ప్రారంభమైన సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఈఓ సంబందిత ఎచ్ఎంను ఎంతమంది విద్యార్థులు హాజరైయ్యారని,ఎంతమంది ఉపాద్యాయులు వచ్చారని ప్రశ్నించారు.కాగ డిఈఓ వచ్చే సమయానికి పాఠశాలలో ఒక్క విద్యార్ధికూడ హాజరుకాకపోవడంతో పాఠశాల పనితీరు విషయమై ఎచ్ఎంపై ఆగ్రహాం వ్యక్తం చేశారు.



# జిల్లాకేంద్రంలో ఉత్సాహంగా 2కె రన్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పోరాటాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జనగామ పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 2కె రన్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ పి. సీతారాంతో కలిసి 2కె రన్ కార్యక్రమాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి మొదలై నెహ్రూపార్కు, ఆర్‌టీసీ చౌరస్తా మీదుగా బతుకమ్మ కుంటకు చేరుకుంది. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో అందరు కలిసి కట్టుగా పాల్గొనడం సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథకంలో నడిపించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందన్నారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ఉత్సవాలలో భాగంగా పోలీసుశాఖ 2కె రన్‌ను విజయవంతంగా నిర్వహించడంపట్ల ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించుకుందామని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌ఐలు అరుణ్, సృజన్, రుక్మాచారి, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలి

**గార్ల, జూన్12 ప్రభాతవార్త:**

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు సాగించేందుకు సిద్దంకావాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు, సహాయకార్యదర్శి గౌనిభద్రయ్య, ఇరిరవి పిలుపునిచ్చారు. పివైఎల్ రాష్ట్రకార్యవర్గం పిలుపు మేరకు మండల కమిటి ఆద్వర్యంలో సోమవారం స్థానిక చాపలమార్కెట్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు అచ్చేదన్‌లు తీసుకోస్తామని మోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంఘ్‌పరివార్ కనుసన్నల్లో ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆరోపించారు. ఒకవైపు నిత్యవసరధరలు ఆకాశానంటుతున్నాయని, గ్యాస్, పెట్రోల్‌డిజిల్ విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నిరుద్యోగులకు యేడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానాలు చేసి ఇచ్చిన హామీలను తుంగలోతొక్కారని విమర్శించారు. బహులజాతి కంపెనీలకు దేశంలో ఎర్రతివాచీలు పరిచిందని, ప్రశ్నించే గొంతుకలను నొక్కుతు బందీలుగా చేస్తునందని, బిజెపి పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కుషినిబాబురావు, గుడిచుట్టు శంకర్, పాకవీరన్న, కృష్ణ, ఎర్రయ్య, తదితరులున్నారు.

